నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 18, జనవరి 2023 16 పేజీలు


## కంటివెలుగు విజయవంతం చేయాలి

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



2లో...




## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హర్షం

2 లో..

ఎట్టకేలకు బదిలీలు, పదోన్నతులకు నోచుకోనున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

దశాబ్ద కాలంగా ఒకే చోట విధుల నిర్వహణ

రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులు లేవు. నియామకమైనప్పటి నుండి ఒకేచోట పనిచేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని కొంత కాలంగా ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులకు అంగీకరించడంతో మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్‌లో ప్రిన్సిపాల్స్, పిజిటిలు, టిజిటిలు దశాబ్ద కాలంగా ఒకేచోట పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించింది. నాటి నుండి నియామకమైన పాఠశాలల్లోనే పనిచేస్తూ బదిలీలకై ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అభ్యర్థనలను పరిశీలించిన ప్రభుత్వం బదిలీలు చేస్తామని హామీ ఇవ్వడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి కాగానే మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేపడతామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇవ్వడంతో షెడ్యూలు



2 లో..

## పైన పటారం.. లోన లొటారం



గుండ్రాంపల్లిలో చివరి దశలో నిలిచిన డబుల్ నిర్మాణ పనులు

పంపిణీ ఎప్పుడని ఆశగా ఎదురుచూస్తున్న పేదలు

పంపిణీకి ముందే దెబ్బతింటున్న నిర్మాణాలు

నోటీసులకు స్పందించని గుత్తేదారు

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల. ఆ కలను సాకారం చేసుకునేందుకు ఎన్నో కష్టాలు పడుతున్నారు. అయినా ఆ కల తీరడం లేదు. అయితే పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. అందులో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో రూ. 282.24 లక్షల అంచనా వ్యయంతో సుమారు 56 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. 20 18, జూన్ 26న విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఏళ్లు గడుస్తున్నా నేటికీ అవి పూర్తి కాలేదు. జాతీయ రహదారి పక్కనే ఉండడంతో బయట పూర్తి చేసి రంగులు వేసి లోపల మాత్రం అలాగే వదిలేయడంతో పైన పటారం లోన లొటారం అన్న చందంగా తయారైంది. ముందు ఆర్భాటాలతో నిర్మించినా లోపల పనులు అస్తవ్యస్తంగా మారిన గుండ్రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.



కిటికీలను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు



2లో...

## తిరుగు ప్రయాణం

సంక్రాంతి ముగింపుతో హైద్రాబాద్‌కు బారులు తీరిన సీమాంధ్రులు

**చౌటుప్పల్, జనవరి 17 ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్రులు స్వగ్రామాలకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని జాతీయ రహదారి కార్లతో కిక్కిరిసి పోయింది. పండుగ ముగించుకున్న సీమాంధ్రులకు రెండు రోజులు సెలువు లభించడంతో మంగళవారం



2లో...

## కాపుగల్లు పిహెచ్‌సిని పరిశీలించిన నేషనల్ క్వాలిటీ బృందం

**కోదాడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నేషనల్ క్వాలిటీ బృందం గత రెండు రోజులుగా పరిశీలించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. మొత్తం ఆరు విభాగాల్లో 300లకు పైగా ప్రశ్నలతో

## అన్న చేతిలో తమ్ముడు హతం

**సూర్యాపేట, జనవరి 17 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా బాలెంల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. పొలానికి నీళ్ల పెట్టే విషయంలో అన్నాదమ్ముళ్ల మధ్య నెలకొన్న ఘర్షణలో తమ్ముడిని అన్న హత్య చేసిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన ఉప్పుల లింగయ్య(36) అతని పెద్దనాన్న కుమారుడు ఉప్పుల సతీష్‌లకు గ్రామ శివారులో ఇద్దరికీ వ్యవసాయ భూమి ఉంది. లింగయ్య వ్యవసాయ భూమి పక్కనే ఎస్సారెస్పీ కాలువ



(ఫైల్‌ఫోటో)

2లో...

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బదిలీలతో పాటు పదోన్నతులకు కూడా అవకాశం ఉంది. సర్వీస్ రూల్స్ సంబంధిత ఉన్నత శాఖ అధికారులు రూపొందించిన నేపథ్యంలో, 10 సంవత్సరాల సర్వీస్ ఒకేచోట పూర్తి చేసినందున పదోన్నతులు కల్పించాలని వారు కోరుతున్నారు. దీంతో షెడ్యూలు ప్రకటనకై ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లలో 106 మంది రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. మిగిలిన 88 పాఠశాలల్లో ఇంచార్జి ప్రిన్సిపాల్స్‌ను నియమించి కొనసాగిస్తున్నారు. 2522 పిజిటి పోస్టులు ఉండగా 1994 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 528 పోస్టులలో పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారు. 1164 టిజిటి పోస్టులకు గాను 732 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 392 పోస్టులలో పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 475 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన 5238 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరు బదిలీలు కూడా చేపడతామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరికి కూడా పదోన్నతులు కల్పించాలంటే సర్వీస్ రూల్స్ రూపొందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని వేచి చూస్తున్నారు. కెజిబివిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొంత కాలంగా సర్వీస్ క్రమబద్ధీకరించాలని, బదిలీలు చేపట్టాలని అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న ఆందోళనలకు స్పందించిన ప్రభుత్వం బదిలీలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇకపోతే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇందులో సుమారు 35 వేల నుండి 40 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీ అయ్యే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఎస్‌జిటిలు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందనున్నారు. వీరితో పాటు పిఇటిలు, పండిట్లకు కూడా పదోన్నతులు కల్పించనున్నారు. వీరి విషయ ంలో ఎలాంటి ఇబ్బందులు లేనందున బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగే అవకాశ ముంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు 2015లో పదోన్నతులు, 2018లో బదిలీలు చేపట్టారు. ఏడు సంవత్సరాల తరువాత పదోన్నతులు, నాలుగేళ్ల తరువాత తిరిగి బదిలీలు జరుగనున్నాయి. 317 జీవో ప్రకారం బదిలీ అయిన వారికి జరగబోయే బదిలీలు, వర్తించవని ప్రభుత్వం ప్రకటించింది. వీంతో వారు కూడా తాము తీర ప్రాంతాల్లో పనిచేస్తున్నందున బదిలీలకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత ్వం ఏమి చేయనుందో వారు వేచి చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు ప్రకటించి ప్రక్రియను వెంటనే పూర్తి చేసినప్పటికీ ఈ విద్యా స ంవత్సరం పని దినం రోజున ఉపాధ్యాయులు రిలీవ్ కావాల్సి ఉంటుంది.



### షెడ్యూలు వెంటనే ప్రకటించాలి: పులిపాటి క్రాంతికుమార్, టిఎస్ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ప్రభుత్వం లోకల్ బాడీ, ప్రభుత్వ టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలు విడుదలకు చర్యలు చేపడుతున్నట్లుగానే మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును వెంటనే విడుదల చేయాలి. పదేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్నాం బదిలీలు చేపడితే కొత్త ప్రాంతంలో మరింత ఉత్సాహంగా పనిచేయవచ్చు. మంచి ఫలితాలను సాధించే అవకాశం ఉ ంటుంది. వెంటనే నియమ నిబంధనలను రూపొందించి బదిలీలు, పదోన్నతులు షెడ్యూలును ప్రకటించాలి.

## పైన పటారం...! లోన లొటారం..!!

(మొదటి పేజీ తరువాయి..)

### గుండ్రాంపల్లిలో 56 ఇళ్ల నిర్మాణాలు...

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి 56 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి. గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలకు అధికారులు స్థలాన్ని సేకరించి నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. ఈ పనులను లింక్ వెల్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ హైదరాబాద్ సంస్థకు బాధ్యతలను అప్పగించారు. వీరికి బిల్లులు సరైన సమయంలో రాకపోవడంతో సదరు గుత్తేదారు పనులను నిలిపివేశారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణ పనులు చివరి దశలో నిలిచిపోయాయి. ఇప్పటికే శ్లాబ్ వేయడం, గోడలు పూర్తవగా బయటి వైపు ప్లాస్టరింగ్ చేసి రంగులు వేశారు. కిటికీలు బిగించారు. రక్షణ లేకపోవడంతో ఆకతాయిలు గోడలను పగులగొట్టి కొన్ని కిటికీలను ఎత్తుకెళ్లిపోయారు. లోపల ప్లాస్టరింగ్ పనులతో పాటు ఇళ్లకు తలుపులు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, మంచినీటి వసతి కల్పిస్తే ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయినట్లు.

### ఆశగా ఎదురు చూస్తున్న ప్రజలు...

సొంత ఇళ్లు లేని పేదలు గుండ్రాంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి లబ్దిదారుల ఎంపికను చేపట్టాలని ఇళ్లు లేని నిరుపేదలు కోరుతున్నారు.

### ఇళ్ల నిర్మాణంలో నాణ్యతలేమి...

ఇళ్ల నిర్మాణం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రారంభానికి ముందే పగుళ్లు తేలుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. అధికారుల పర్యవేక్షణలోపం కారణంగా గుత్తేదారులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారనే అభిప్రాయాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

### పూర్తికాకున్నా పైపైన రంగులతో...

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో నిత్యం రాష్ట్ర అధికారులు, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. ఆ సమయంలో అసలు విషయం తెలుసుకుంటారనే ఉద్దేశ్యంతోనే లోపల పూర్తికాకున్నా బయట వైపు ప్లాస్టరింగ్ చేసి రంగులు వేసి పూర్తి అయినట్లు తెలిపే విధంగా చేశారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయించి త్వరగా లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### నోటీసులు జారీ... స్పందించని గుత్తేదారు: శంకర్‌బాబు, పిఆర్ఏఈ, చిట్యాల

గుండ్రాంపల్లి గ్రామంలో చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు చివరి దశలో నిలిచిపోయాయి. సంబంధిత గుత్తేదారు సంస్థకు నోటీసులు జారీ చేశాం. అయినా స్పందన లేదు. చరవాణిలో ప్రయత్నించినా అందుబాటులోకి రావడం లేదు. దీంతో ప్రభుత ్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇటీవలే నీటి సౌకర్యం కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గుత్తేదారు అందుబాటులోకి రాగానే వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

### లబ్దిదారులను ఎంపిక చేయాలి: మండలోజు శ్రీనివాసచారి, గుండ్రాంపల్లి



మాకు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వేలాది రూపాయలు వెచ్చించి కిరాయి ఇండ్లలో ఉండలేకపోతున్నాం. సీఎం చెప్పిన నాటి నుండి ఏళ్లుగా ఈ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాము. వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులను ఎంపిక చేయాలి. అర్హులైన ఇళ్లు లేని పేదలను లబ్దిదారులుగా గుర్తించాలి.

### అర్హులకు వెంటనే పంపిణీ చేయాలి: కత్తుల లింగస్వామి, వ్యకాస రాష్ట్ర నాయకులు



ఇళ్ల నిర్మాణం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పగుళ్లు వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించి వెంటనే పెండింగ్ పనులను నాణ్యతతో పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయాలి.

# అన్న చేతిలో తమ్ముడు హతం



పారుతుండగా లింగయ్య వ్యవసాయ భూమిలో నుండే సతీష్ భూమిలోకి నీరు రావాల్సి ఉండగా మూడు రోజులుగా పొలానికి నీళ్లు పెట్టే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోమవారం ఎస్సారెస్పీ నీటి విడుదల చివరి రోజు కావడంతో సతీష్ పొలంలోకి నీరు విడుదల చేయాలంటూ లింగయ్యతో వాగ్వివాదానికి దిగాడు. దీంతో లింగయ్యనీరు విడుదల చేయకపోవడంతో అక్కడే ఉన్న గొడ్డలితో లింగయ్యపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో లింగయ్య తల, ఛాతీ భాగాల్లో బలంగా గాయాలు తగలడంతో లింగయ్యను చికిత్స కొరకు హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు లింగయ్య సోదరుడు విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

## తిరుగు ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం నుంచి రాత్రి వరకు వేల సంఖ్యలో కార్లు బారులు తీరాయి. వాహనాల రాకపోకలు దిల్‌సుఖ్‌నగర్‌ను తలపించేలా చౌటుప్పల్‌లో రద్దీ నెలకొంది. జాతీయ రహదారిపై తంగడపల్లి క్రాసింగ్ వద్ద ఉన్న యూటర్న్ మూసివేయగా, బస్టాండ్, నాగారం క్రాస్ రోడ్డులతో పాటు మండల పరిధిలోని రెడ్డిబావి, పంతంగి, టోల్‌గేట్, దివీస్, ధర్మోజిగూడెం తదితరాల వద్ద ఉన్న యూటర్న్‌ల వద్ద ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించారు. వాహనాలకు అంతరాయం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఇటు ప్రజలకు, అటు వాహన దారులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ సిఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## కాపుగల్లు పిహెచ్‌సిని పరిశీలించిన నేషనల్ క్వాలిటీ బృందం

(మొదటి పేజీ తరువాయి..)



కూడిన విశ్లేషణాత్మక అధ్యయనం చేశారు. సిబ్బంది నైపుణ్యతలు పరిశీలించారు. బృంద సభ్యులు డాక్టర్ సీమా మురళి, డాక్టర్ రాజేష్‌ల ఆధ్వర్యంలో ఈ పరిశీలన జరిగింది. అనంతరం ఆసుపత్రి ఆవరణలో వారు మొక్కలు నాటారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో చేయవలసిన మార్పులు, చేర్పుల గురించి వివరించారు. ఫైనల్ రేటింగ్ అనంతరం ఢిల్లీ టీమ్ ఆధ్వర్యంలో సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ కోట చలం, జిల్లా ఎన్‌సిడి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారులు ధర్మతేజ, లక్ష్మీ ప్రసన్న, క్వాలిటీ మేనేజర్ అరుణ, హెచ్ఈవో సాంబశివరావు, సిద్దమ్మ, కృష్ణ, శ్రీదేవి, సుధ, ఇందిర, విజయలక్ష్మి, విజయ్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు విజయవంతం చేయాలి

నల్లగొండ ప్రతినిధి, 17 జనవరి, ప్రభాతవార్త:



ఈ నెల 19నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న 2వ విడత కంటివెలుగు కార్యక్రమం ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంనుండి కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎపిఓలు, మండల వైద్య అధికారులు, తహసీల్దార్లు, అంగన్వాడీసూపర్వైజర్లతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మొత్తం 74వైద్య బృందాలతో 100రోజులు ఈ కంటివెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు , నిర్వహణకు అవసరమైన పరికరాలు, వైద్య బృందాలు,సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. ప్రజలకు కార్యక్రమనిర్వహణ తెలియజేస్తూ ఆహ్వానపత్రిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.పకడ్బందీగా క్యాంపు నిర్వహణ చేయాలని అన్నారు.కార్యక్రమంపట్ల విస్తృత ప్రచారం నిర్వహించి అన్ని శాఖల అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని,కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు ఎంట్రీ నమోదుకు ఆధార్ తప్పనిసరిగా తెచ్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఆదేవింగా శిబిరాలకు వచ్చే ప్రజలకు తాగునీరు, టెంట్ , కుర్చీలు,తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు లక్ష్యం మేరకు ప్రజలు పాల్గొనేలా ప్లాన్ చేసుకుని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీసిలో అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, డిఎంహెచ్‌వో డా. కొండల్ రావు, డిఆర్‌డివో పిడి కాళిందిని, డిపివో విష్ణువర్ధన్,మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు, ఏపివోలు, అంగన్వాడి , వైద్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికారులు విఫలం

## -సీపీఎం మండల కార్యదర్శి శశిధర్‌రెడ్డి

*వేములపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):*

వేములపల్లి మండల పరిధిలోని మూసి, పాలేరు వాగుల నుండి యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో పోలీస్, రెవిన్యూ, మైనింగ్ శాఖల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రత్యేక అవసరాల కోసం మైనింగ్ అధికారులు నిర్ణయించిన మేరకు చలానా ద్వారా డబ్బులు చెల్లించి నిబంధనల ప్రకారం ఇసుకను తరలించేవారన్నారు. గతానికి విరుద్ధంగా నేడు ప్రత్యేక అవసరం పేరుతో ఇసుక



మాఫియా అక్రమంగా ఇసుకను తవ్వి యథేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నప్పటికి నియంత్రించాల్సిన పోలీస్, రెవిన్యూ, మైనింగ్ అధికారులు ఇసుక మాఫియా ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి కండ్లు మూసుకోవడం సరైంది కాదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల అవినీతి కారణంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుండగా అవినీతి అధికారుల జేబులు నిండుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ వ్యాపారాన్ని అరికట్టి ఇసుకు మాఫియాకు అండగా ఉన్నటు వంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడు తామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి కోడిరెక్క వెంకన్న, మండల కమిటీ సభ్యులు చలబోట్ల ప్రణీత్‌రెడ్డి, మాడ్గులపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటాచారి, ఐతగాని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

*దామరచర్ల జనవరి 17 (ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్య క్రమం ఈనెల 18 నుంచి మండలంలో ప్రారంభమవుతుందని మండల ప్రత్యేక అధికారిణి పి.నాగమణి తెలిపారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కార్యక్రమం షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండు టీమ్‌లను ఏర్పాటు చేసి 19వ తేదీన బాలాజీనగర్, బెట్టెతండాలలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు శిబిరాలను ఏర్పాటు చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండివో కృష్ణమూర్తి, ఇంఛార్జ్ తహసిల్దార్ ఖాదర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సప్పిడి చంద్రమ్మకు నివాళులర్పించిన బిఎల్ఆర్

## -రూ.5వేల ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ మంగయాదయ్య



*మాడ్గులపల్లి, జనవరి 17 (ప్రభాతవార్త):*

మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన సప్పిడి చంద్రమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత బత్తుల లక్ష్మారెడ్డి, తోపుచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్యలు మంగళవారం మృతదేహాన్ని సందర్శించి చంద్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి దహన సంస్కారాల



ఖర్చులకై గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదమ్మ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి దహన సంస్కారాలకు హాజరైన బంధు మిత్రులు, కుటుంబ సభ్యులకు ఈశ్వరబంధం కార్యక్రమంలో భాగంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టల కృపయ్య, రావు ఎల్లారెడ్డి, గమిని నిరంజన్, వల్లపుదాసు యేసు, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, బొప్పని లక్ష్మయ్య, సప్పిడి రాంరెడ్డి, వంటెద్దు సైదిరెడ్డి, నాగిరెడ్డి, కసిరెడ్డి భిక్షంరెడ్డి, చిట్టెపు సైదిరెడ్డి, వల్లపుదాసు దేవయ్య, మీసాల నాగేందర్, మంగ జానయ్య, పాల్వాయి శ్రీనివాస్, షేక్ ఖలీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి జనవరి 17 (ప్రభాతవార్త*



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మట్టంపల్లి జనవరి 17 (ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రెండవ దఫా ప్రతిష్టాత్మకం గా చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోచేసుకోవాలని మండల వైద్యాధికారి సుధాకర్‌నాయక్ అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలోని పిహెచ్‌సి సెంటర్ లో జనవరి 18 నుండి జూన్ 15 వరకు నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి నిర్వహించనున్న కంటి వెలుగు క్యాంప్ లో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని, మండలంలో రెండు టీమ్స్‌గా ఏర్పడి ఒకటి మట్టపల్లి, 2వ టీమ్ బీమ్లాతండా లో క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్ లలో ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు డిఈవోలు, ఇద్దరు సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు అధికారుల సూచనల మేరకు వైద్యసేవలు అందిస్తారని ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ క్యాంప్‌లను మండలవ్యాప్తంగా 130 రోజులపాటు వారంలో సోమవారం నుండి శుక్రవారం వరకు క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని ఆ యన కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రవికుమార్, నాగేంద్రమ్మ, దయామణి, పి.పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే రైతు రుణమాఫీ చేయాలి

*డిండి, జనవరి 17 (ప్రభాతవార్త*



గత 2018 ఎన్నికలలో రైతులకు రుణ మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని తెలంగాణ లోని కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేయడం సరియైనది కాదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే భవిష్యత్తులో వచ్చే సార్వత్రిక ఎన్నికలో రైతాంగం, ప్రజలు తగిన గుణ పాఠం చెప్పడం ఖాయం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు ఆమె డిండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి నేడు రైతులను, యువతను, నిరుద్యోగులను, అన్నిరంగాలవారిని మోసం చేసిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు విఆర్ఎస్ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముడావత్ భీముడునాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ గిరీష్‌యాదవ్, ఎన్‌యుస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న దినేష్, గణేష్, జైపాల్, సాయి, వాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజండానే

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుచ్చిరెడ్డి

*డిండి, జనవరి 17 (ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీనేనని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బొగ్గులదోన, జేత్యాతండా తదితర గ్రామశాఖల్లో సిపిఐ 98వ వార్షికోత్స వాల సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేశారు. ఈసందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పోరాడి దున్నే వాడికే భూమి కావాలని పోరాటం చేసి వేలాది ఎకరాలను పేదలకు పంచిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ నాటినుంచి నేటివరకు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అడుగడుగునా పాలకులపై పోరాటం చేస్తూ సమస్యల సాధనే ధ్యేయంగా ముందుకెళ్తుందన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, అలాంటి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్రశర్మ, నూనె వెంకటేశ్వర్లు, బొగ్గులదొన శాఖ కార్యదర్శి ఇద్దయ్య, నారయ్య, రాములు జేత్యాతండా కార్యదర్శి శంకర్, గోపాల్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జనవరి 17 (ప్రభాతవార్త)

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఎమ్మెల్యే చిరుమర్తి సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా కాలనీలో నిర్మాణ మవుతున్న మురుగుకాల్వలను పరిశీలించి, గుత్తేదార్‌కు పలు సలహాలు, సూచనలు అందజేశారు. పనులను నాణ్యమైన విధంగా చేపట్టాలని, నాణ్యతలో రాజీపడొద్దన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాయన్నారు. పల్లెల్లో సిసిరోడ్లు, మురుగు కాల్వలు, స్మశానవాటికలు, డంపింగ్‌యార్డులు, పల్లె ప్రకృతివనాలు, రైతు వేదికలు ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాయన్నారు.



బిఆర్ఎస్ పార్టీకి నామకరణం చేశాక దేశ వ్యాప్తంగా ప్రజలు కెసిఆర్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. సిఎం కెసిఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. పార్టీ శ్రేణులు, యువకులు గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా తిరిగి రైతుబంధు పథకం గురించి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 18న జరిగే ఖమ్మం బిఆర్ఎస్ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున శ్రేణులు తరలివెళ్తున్నాయన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలి వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, వైస్‌ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఉపసర్పంచి అంతటి శ్రీను, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, అంతటి నాగమణి నగేష్, నాయకులు పోగుల అంజయ్య, బత్తిని నర్సింహా, మేకల సాంబయ్య, వేముల బొబ్బిలిరాజా, ఆకుల వెంకన్న పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్‌పాసుల పంపిణీ

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగులకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన స్వాతి ఉచిత బస్‌పాసుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం బస్టాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్సు పాసులు తీసుకున్న వారిలో దివ్యాంగుల సమన్వయ కమిటీ జిల్లా సభ్యుడు ఎల్లోజు వెంకటేశ్వర్లు, కోట రామస్వామి, ఆకుల నరసింహ, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మట్టంపల్లి జనవరి 17 (ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ గ్రామాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామసర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, వి విధ గ్రామాలకు చెందిన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి ప్రత్యేక చొరవతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మందికి రూ.7 లక్షల 48 వేలు సిఎం సహాయ నిధి నుండి మంజూరు కావడంతో ఆయా గ్రామాలకు చెందిన బాధితులకు మంగళవారం అందజే యడం జరిగిందని, సిఎం సహాయనిధి ద్వారా వివిధ సమస్యలతో బాధపడుతున్న ఎందరికో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సిఎం సహాయనిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెదవీడు ఎంపిటిసి వెంకటరెడ్డి, అల్లీపురం ఉప సర్పంచ్ రాజు, నరేందర్, ఇమ్మానియేల్, జయరాజు, బాధితులు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బూత్ కమిటీల బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):



బిజెపి పార్టీ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని బిజెపి ఆలేరు నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి కాషాయ జెండా ఎగురుతుందని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో రిజర్వాయర్ కడతారా లేకుంటే కట్టమని డిక్లేర్ చేయాలని కోరారు. 9 టీఎంసీలు అని చెప్పి ఇంతవరకు ఒక్క గంప మట్టి తీయలేదని టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని అబద్దాలే చెప్తున్నారని అన్నారు. గంధమల్ల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు బస్వాపూర్ ప్రాజెక్టుకు ఎలాంటి కాలువలు లేవని అన్నారు. తండా వాసులకు నష్టపరిహారము, ఇంటి స్థలం ఇవ్వకపోవడంతో అనేక ఆత్మహత్యలు జరుగు తున్నాయని ఇట్టి ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పెట్టి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ హక్కు కోల్పోయిందని అన్నారు. అనేక ఉద్యోగాలు తప్ప ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని అన్నారు. బంగారు వాసాల మరి అని ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేసీఆర్ మాటల మనిషేనని చేతల మనిషి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసంబ్లీ కన్వీనర్ చెరిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి పెండెం నర్సింహులు, బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, దనబోయిన వెంకటేష్, ధోనికేన శేఖర్‌యాదవ్, శ్రీతునాయక్, రమేష్‌నాయక్, మేకల పండు, బొల్లు నర్సింహాయాదవ్, ఏదుముళ్ల ఆంజనేయులు, గొర్ల రామచంద్రం, వల్లేకటి వెంకటేష్, షేక్ చంద్‌పాషా, పిట్ల జైరాం, సాయి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ఖమ్మం సభను విజయవంతం చేయండి

తిరుమలగిరి జనవరి 17 (ప్రభాతవార్త)

నేడు జరిగే ఖమ్మం సభకు తుంగతుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తిరుమలగిరి మున్సిపాల్టీ 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాముగౌడ్ అన్నారు. టిఆర్ఎస్‌పార్టీగా ఏర్పడి నేడు ప్రపంచం మొత్తం బిఆర్ఎస్ వైపు చూస్తుండటంతో కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి నేడు జరిగేఖమ్మం సభకు అతిరథ మహారథులు వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన కెసిఆర్ రేపు దేశంలో అదేవిధంగా సంక్షేమ పథకాలు చేపడతారన్నారు. నేడు రాష్ట్రంలో దళితులకు దళిత బంధు, అదేకాకుండా గిరిజనులకు గిరిజన బంధు ప్రకటించారు. త్వరలో అది కూడా అమలు చేస్తారన్నారు. ఇప్పటికే రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి పథకాలతో దేశం తెలంగాణ వైపు చూ స్తుందని వారు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని బిఆర్ఎస్ విజయవంతం చేయాలని కోరారు.

## కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన జడ్పీ సీఈవో

నూతన్‌కల్, జనవరి 17 (ప్రభాతవార్త)



ఈనెల 19న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని ఏర్పాట్లను జడ్పీ సీఈవో గుర్రం సురేష్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత అధికారులు,సిబ్బంది కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచి తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీడీవో ఇందిరా, మండల వైద్యాధికారి ఆశ్రిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువలో గల్లంతైన యువకుడిని మృతదేహం లభ్యం

పెన్‌పహాడ్, జనవరి 17 (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి కళ్యాణ్ చక్రవర్తి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం హైదరాబాదులో చేస్తూ ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా అనంతారం గ్రామానికి శనివారం రోజు సాయంత్రం తన నివాసం చేరుకొని చేరుకుని తల్లిదండ్రులతో సరదాగా ఉండి ఆదివారం రోజున తన స్నేహితునితో బహిర్భుమికి వెళ్లి అన్నారం బ్రిడ్జి గ్రామ శివర్లో చిక్కులోని బ్రిడ్జి వద్ద గల్లంతై కావడం విదితమే. గత మూడు రోజుల నుండి బంధుమిత్రులు, పోలీసు బృందం, రెవెన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టగా సాగర్ ఎడమ కాలువ అగ్రహారం రిజర్వాయర్‌లో మంగళవారంరోజున శవమై తేలాడు. పోస్ట్ మార్టమ్ నిమిత్తం పోలీస్ వారు సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించారని ఎస్.ఐ. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## ఖమ్మంలో జరిగే బహిరంగసభ విజయవంతం చేయాలి

..పిల్లి రామరాజుయాదవ్

నల్లగొండ అర్బన్,17జనవరి,(ప్రభాతవార్త):

ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు నియోజకవర్గంనుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మోడి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టి, కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు. కెసిఆర్ ఆలోచనావిధానాలు రాష్ట్రానికి ఎంతో అవసరం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేశం, బుచ్చాల నాగ రాజు, బొడ్డుపల్లి రవి, కూతురు జానారెడ్డి, విక్రమ్‌రెడ్డి, అశోక్ యాదవ్, వరికుప్పల శివ, ఆవుల సాయితేజ, అన్నెపురి అశోక్, తదితరులు పాల్గొన్నారు



# కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అడవిదేవులపల్లి,17జనవరి,(ప్రభాతవార్త):**



ప్రభుత్వం ఈనెల 19నుండి ప్రారంభించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ తహసీల్దార్ వై.రఘు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.దీంతోపాటు మండల పరిధిలో 12గ్రామ పంచాయితీలలో కంటివెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నారని,ఈ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు,మందులు అందజేస్తారని,అదేవిదంగా అవసరమైనవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రజా ప్రతినిధులు,కమిటీల సభ్యులు పార్టీలకతీతంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు.2వ విడత కంటివెలుగు కార్యక్రమ విజయవంతానికి వారి వంతు సహకారం వైద్య సిబ్బందికి అందించాలని అన్నారు. మండలంలోని రేషన్ డీలర్లు అందరూ కార్యక్రమం గురించి ప్రజలను చైత్యవంతులనుచేయాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.

# వర్కాల గ్రామంలో కోలాట ప్రదర్శన

**చింతపల్లి,17జనవరి,(ప్రభాతవార్త):**



అంతరిస్తున్న కళలను వెలికి తీయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి ,వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి అన్నారు. మండలంలోని వర్కాల గ్రామంలో సర్పంచ్ రవి ఆర్థిక సహాయంతో ఇటీవల శిక్షణ తీసుకున్న కోలాట బృందం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి కాలంలో అంతరించిపోతున్న ప్రాచీన కళను మా గ్రామంలో నేర్చుకున్నందుకు వారికి ప్రత్యేక అబినందనలు తెలిపారు.మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ,అందుకు అండగా ఉండి ,తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

కోలాట బృంతం మహిళలకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్రెడ్డి,బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్రెడ్డిల సహకారంతో40వేల రూపాయల విలువగల గజ్జెలు , చీరలను అందించినట్లు ఆయన తెలిపారు.మహిళలు తమకు ఆసక్తి గల కళపై శిక్షణ పొంది ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్ల నందయ్య, వార్డు సభ్యుల వింజమూరి అరుణ్కుమార్, సోలె సురేష్, యామిని కృష్ణ రెడ్డి, గద్యం సుమతమ్మ,వింజమూరి అంజమ్మ, గండికోట సంతోష, మాడెం జ్యోతి, మండల బిఆర్ఎస్ సహాయ కార్యదర్శి గండికోట చంద్రశేఖర్ , పార్టీ గ్రామ అధ్యక్షులు వరికుప్పల కృష్ణ, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు తిగుల్ల భిక్షంచ బిఆర్ఎస్ నాయకులు వెంకటరత్నం, గండికోట రవి రెడ్డి,రాంరెడ్డి, గడ్డం రాజేందర్రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మూర్ఛతో మృతి

**చిట్యాల క్రైం,17 జనవరి,(ప్రభాతవార్త):**

కారులో ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా మూర్ఛ రావడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శివారంఉలోని జాతీయ రహదారి పక్కన మంగళవారంచోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్నుండి విజయవాడ వైపు కారులో వెళుతున్న వ్యక్తి మంగళవారం సాయంత్రం ఫిట్స్ రావడంతో కారు పక్కకు నిలిపారు. కారుదిగి రహదారి పక్కన కూర్చిన్న కొద్దిసేపటికే అతను అకస్మాత్తుగా మృతి చెందాడని తెలిపారు. మృతుడు తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లికి చెందిన గట్టుపల్లి రమణాచారి(45)గా స్థానికులు గుర్తించారు.

# మైనర్ బాలిక మృతి .... అత్యాచారమా...ప్రమాదమా...



**దేవరకొండ17జనవరి,(ప్రభాతవార్త):**



నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలంలో మైనర్ బాలిక దొంత కావ్య (16)మరణం అనుమానా స్పదమయ్యింది. ఈ బాలిక మరణానికి కారణం తెలుసుకునేందుకు పోలీసులు ధర్యాప్తు జరుపుతున్నారు. బాలిక ప్రమాదవశాత్తు చని పోయిందా... లేక అత్యాచారానికి గురయ్యిందా అనే విషయాలు తెలియాల్సి ఉంది. దీనికి సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండలం మైలాపురం గ్రామానికి చెందిన దొంత యాదగిరి, నాగమణిల కుమార్తె అయిన కావ్య అమ్మ ఊరైన పిఏ పల్లి మండలం తిరుమలగిరి గ్రామ పంచాయితీలోని వడ్డెర గూడెంకు సంక్రాంతి సెలవులకు వెళ్లగా తిరిగి మంగళవారం హైద్రాబాద్లో నివాసం ఉంటున్నతల్లిదండ్రుల వద్దకు వెళ్లే క్రమంలో తన అమ్మమ్మ వరికుప్పల ఎల్లమ్మ బంధువులైన వరికుప్పల నరేష్, దిలీప్,శివ అంగడిపేట వైపు వెళుతుండటంతో ఆ కారులో అంగడిపేట స్టేజి వరకు తన మనుమరాలిని డ్రాప్ చేయాలని పంపగా అంతలోనే అంగడిపేట స్టేజి వద్ద కావ్య మరణించిన విషయం వడ్డెరగూడానికి చెందిన తన మేనమామకు సమాచారం అందడంతో శివ,నరేష్ ,దిలీప్ కారులో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరిశీలించి కావ్యఅప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.ఆసుపత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులు , బంధువులు తమ కూతురి మృతికి నరేష్, దిలీప్, శివలపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు. కావ్యమృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కావ్యబంధువులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. డిఎస్పీ నాగేశ్వర్రావు వారికి సర్దిచెప్పారు. ఈ ఘటనకు కారకులైన వారిని శిక్షించేందుకు సత్వరమే విచారణ చేపడతామాని ఆయన తెలిపారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్గా కేతావత్ శ్రీధర్నాయక్

**దేవరకొండ,17జనవరి,(ప్రభాతవార్త):**



యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా దేవరకొండ నియోజకవర్గం నేరేడుగొమ్ము మండలం గుర్రపు తండాకు చెందిన కేతావత్ శ్రీధర్ నాయక్ను నియమిస్తూ మంగళవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ నాయక్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. దేశంలో , రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు తన వంతు కృషి చేస్తా అన్నారు. శ్రీధర్ నాయక్ ఎంపికపట్ల టిపిసిసి మెంబర్ నేనావత్ కిషన్ నాయక్ , యువజన కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాకప్పి అభినందించారు.

# కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

## సర్పంచ్ గోదాసు శిరీష పృధ్విరాజ్

**రామన్నపేట, జనవరి17 (ప్రభాతవార్త**



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సర్పంచ్ గోదాసు శిరీష పృధ్విరాజ్ సూచించారు.రామన్నపేట గ్రామపంచాయతి ఆవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని అవయవాలకంటే కన్ను చాలా సున్నితమైనదని, కంటి చూపు లేకపోతే జీవితమంతా అందకారంగా ఉంటుందని కంటికి అంత ప్రాముఖ్యత ఉన్నందునే సీఎం కేసీఆర్ ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇలాంటి కార్యక్రమాన్ని మనమంతా అదృష్టంగా భావించాలని 2018లో మొదటి విడత కార్యక్రమాన్ని చేపట్టిన సీఎం కేసీఆర్ లక్షల మందికి కంటి పరీక్షలు చేయించారని,సమస్య ఉన్న వారికి కళ్ళ అద్దాలు అందించాలని, అవసరమైన వాళ్ళకి ఆపరేషన్లు చేయించారని వివరించారు. రెండో విడుతలో భాగంగా రామన్నపేట పట్టణ ప్రజలు గ్రామపంచయతి ఆవరణలో ఈ నెల 19 నుంచి జూన్ 20 వరకు 100రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చని దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసిఆర్ చేపట్టిన ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డులో నమోదవుతుందని అన్నారు. కావున రామన్నపేట పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కంటి వెలుగు వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా పాల్గొన్న ఎంపిడివో గాదె జలందర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపిటిసి 2 ఎండి.రెహాన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విని కుమార్,పర్వేజ్,ఖదీర్, సూపర్వైజర్ వాణిశ్రీ, వార్డు సభ్యులు లెంకల జ్యోతి ప్రవీణ్,గొలుసుల ప్రసాద్,జహీరాబెగం, ఆశావర్కర్లు,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చిట్యాల రూరల్, జనవరి 17 (ప్రభాతవార్త**

దేశాభివృద్ధికి నిత్యం దిశానిర్దేశం చేసేందుకు సీఎం కెసిఆర్ నాయకత్వంలో ఆవిర్భవించిన బిఆర్ఎస్ తొలి సభ భవిష్యత్కు పునాది వేయబోతుందని, నేడు ఖమ్మంలో జరగనున్న ఈ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమనేత కూనూరు సంజయ్దాస్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆంగ్ల నూతన సంవత్సర కాలమానిని మంగళవారం సూర్యాపేటలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జోగు అశోక్, తాడూరి చంద్రం, రాచకొండ గోపి, చికిలంమెట్ల మెహర్బాబు, సొప్పోజు రామచారి, బింగి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త*

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశానుసారం గ్రామశాఖ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దేశమంతా కెసిఆర్ నాయకత్వాన్ని కోరు కుంటుందని అందులో భాగంగానే టిఆర్ఎస్ బిఆర్ ఎస్‌గా రూపాంతరంగా చెంది దేశ రాజ



కీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రాబోతుందన్నారు. అందులో భాగంగానే ఈ నెల 18న ఖమ్మంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో బహిరంగ సభ ద్వారా యావత్ దేశానికి భరోసా కల్పించబోతున్నట్లు తెలిపారు. పార్టీ బలం దేశాన్ని తెలియజేసేలా కనీవిని ఎరుగని రీతిలో ఈ సభను విజయవంతం చేయాలని అందు కు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమ న్వయంతో కృషి చేసి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కారన్యక్రమంలో సర్పంచ్ పొట్టా విజయ కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు ముడియాల వెంకటరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ కామిశెట్టి నర్సింహరావు, పొట్టా కిరణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

*మునగాల, జనవరి 17 ప్రభాతవార్త*



నేడు ఖమ్మం పట్టణంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ గ్రామ ఇంచార్జి గన్నా నర్సింహారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుండి 200 మందికి తగ్గకుండా కార్యకర్తలను బిఆర్ఎస్ సభకు తరలించాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తరువాత ఏర్పాటు చేస్తున్న తొలి బహిరంగ సభ అయినందున కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చిర్రా సైదులు, సర్పంచ్ లొడంగి సంజీవ్, మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, గట్టు ఉపేందర్‌రావు, కోల ఆంజనేయులు, లక్యానాయక్, వెంకటరెడ్డి, పేరాల వెంకన్న, కోట వెంకటేశ్వర్లు, గట్టు వెంకటేశ్వర్లు, కారింగుల వీరయ్య, కోల శ్రీరాములు, కోట వీరస్వామి, మొలుగూరి సైదులు, సోమపంగు గోపి తదితరులు పాల్గొన్నారు.

# కత్రం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దేవాలయానికి విరాళం

*అనంతగిరి, జనవరి 17 ప్రభాతవార్త*



మండలంలోని ఖానాపురం గ్రామంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధిలో భాగంగా కత్రం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు సుమారు లక్ష రూపాయలకు పైగా విరాళంగా అందించ నున్నట్లు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు కత్రం శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గౌడ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు మంగళవారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం నాయకులు కత్రం శ్రీకాంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కత్రం చారిటబుల్ ట్రస్టు సారధ్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్య క్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డిని గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస రావు, ఉపసర్పంచ్ ఏలుగూరి సైదమ్మ, గౌడ సంఘం అధ్యక్షుడు కాసాని రామయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన డిఎల్‌పీవో

*అనంతగిరి, జనవరి 17 ప్రభాతవార్త*



కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో గల అనంతగిరి గ్రామపంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను టీమ్ స్పెషల్ ఆఫీసర్, డిఎల్‌పీవో శ్రీరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలందరికీ కంటి పరీక్షలు చేసి మందులు, కళ్లద్దాలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, వైద్యాధికారి, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిరా హకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు కనుమర్లపూడి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, గాలి శ్రీనివాస్‌గౌడ్, ఉదయలక్ష్మి, చిలకరాజు వీరస్వామి, అనంతం, పగిడిమర్రి శివకుమార్, తేజశ్రీ, ఎర్ర నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో అన్నదానం

*మునగాల, జనవరి 17 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ వృద్ధాశ్రమానికి ఆకుపాముల గ్రామానికి చెందిన ఆసిఫ్‌నగర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న చెరువుపల్లి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మంగళవారం మానసిక వికలాంగ కేంద్రం ఆధ్వర్యంలో వికలాంగులు, అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ సీఐ శ్రీనివాస్ ఇలా తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి వెంకటరామయ్య, బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు, గంగూరి సంతోష్‌కుమార్, చెరువుపల్లి శ్రీనివాస్, లింగయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు తరలించే ప్రతి ఒక్కరికీ మాస్కు, శానిటైజర్ ఇవ్వాలి

*కోదాడ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త*

స్వార్ధ ప్రయోజనాల కోసం లక్షలాది మందితో ఖమ్మంలో సభ నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న భారత రాష్ట్ర సమితి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తగదని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఓ వైపు పొలాల్లో నాట్లు వేస్తూ, మరోవైపు తోటల్లో మందులు పిచికారీ చేస్తూ వ్యవసాయ పనుల్లో తలమునకలై ఉన్న ప్రజలను మనీ, మద్యం, బిర్యాని ఆశ చూపి బహిరంగ సభకు తరలించడ ం బిఆర్ఎస్ నేతలకు సమంజసం కాదన్నారు. కరోనా మూడవ దశతో పక్క దేశాల్లో ప్రజలు వేలాది సంఖ్యలో చనిపోతున్న సమయంలో ఐదు లక్షల మందిని, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో సమీకరించడం సిగ్గుచేటన్నారు. వేలాది వాహనాల్లో లక్షలాది మందిని తరలించి ఖమ్మం నిర్వహిస్తున్న బహిరంగ సభ వల్ల స్వార్ధ రాజకీయ ప్రయోజనాల మాటేమోగాని ప్రజలకు ఒరిగే లాభమేమిటో బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేయాలన్నారు. బహిరంగ సభకు తరలించే ప్రతి వ్యక్తికి వాహనం ఎక్కడానికి ముందే మాస్కు, శానిటైజర్‌లు ఇవ్వాలని, లేని పక్షంలో భవిష్యత్‌లో ఆ వ్యక్తి అనారోగ్యం పాలైతే బిఆర్ఎస్ నేతలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త*

ఈ నెల 19న చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంఎస్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమా ర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున అన్ని విభాగాల నుండి ఎక్కువ సంఖ్యలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పిడమర్తి వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, బల్గూరి రోశయ్య, పిడమర్తి చిన్న వెంకట్రావ్, ఏపూరి సత్యరాజు, సోమపంగు సురేష్, చుక్క గోపి, కాంపాటి ప్రసాద్, మీసాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మర్రిగూడ, జనవరి 17 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని తమ్మడపల్లి, తిరుగండ్లపల్లి, అజిలాపురం, ఎరుగండ్లపల్లి, రాజాపేట తండా, కొండూరు, దామెరభీమనపల్లి, కమ్మగూడ గ్రామాల్లో రూ. 40 లక్షలు, మర్రిగూడ, వట్టిపల్లి గ్రామాల్లో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, హరీష్‌రావుల సహకారంతో మునుగోడు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్ని రాజకీయ పక్షాలు, అధికారులు సమిష్ఠ సమన్వయంతో పనిచేయాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా ప్రాధాన్యతా క్రమంలో అమలు పరిచేందుకు కంకణబద్ధుడినై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు నియోజకవర్గ ప్రజలు, ప్రతిపక్షాలు సైతం సహకరించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఆయన బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని నామాపురం, అంతంపేట గ్రామాలు ఇటీవల నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలంలో విలీనం అయినప్పటికీ మండల పార్టీ అధ్యక్షుడిగా నామాపురం గ్రామానికి చెందిన నాయకుడు కొనసాగడం పట్ల మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి గురి కావడం కొసమెరుపు.

## ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

కోదాడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు వ్యవసాయ సీజన్ పూర్తి కావడంతో కూలీలంతా సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని వెంటనే ప్రభుత్వం ఉపాధి హామీ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి వ్యవసాయ కూలీల వలసలను నివారించాలని వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముల్కలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని గణపవరం, తొగర్రాయి గ్రామాల్లో పర్యటించి కూలీలతో మాట్లాడారు. వ్యవసాయ కూలీల వలసలు నివారించేందుకు వచ్చిన చట్టమే ఉపాధి హామీ చట్టమన్నారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఉపాధిలో రోజుకు రూ. 600 వేతనం, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెలిదె పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, కూలీలు రంజాన్‌బీ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

శాలిగౌరారం, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసి విజయవంతం చేయాలని వ్యవసాయశాఖ జెడి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కంటి వెలుగుపై పంచాయితీ కార్యదర్శులకు, మెడికల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ప చాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది గుర్తించి పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో 18 స వత్సరాలు నిండి ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆధార్ కార్డు వెంట తీసుకుని కంటి వెలుగు పరీక్షలకు హాజరు కావాలన్నారు. 19న ఆకారం, జాలోనిగూడెం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రేఖల లక్ష్మయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి వెంకన్న, ఎంపీవో సుధాకర్, ఏపీఎం జానకి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

## ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు

శాలిగౌరారం, జనవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని శాలి లింగోటం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. షుగర్, బీపీ నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విష యంలో జాగ్రత్తలు పాటించి పుష్టికరమైన ఆహారం, స్వచ్ఛమైన గాలి, నీరు తీసుకోవాలని క్లబ్ ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాక మౌనిక యాదయ్య, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, సభ్యులు దామెర్ల శ్రీనివాస్, రామడుగు వెంకట్రామ శర్మ, బల్లెం ప్రణయ్, తరుణ్, వార్డు సభ్యులు బండారు జయమ్మ, ఆరూరి నాగమ్మ, బండారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, జనవరి 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలకు కంటి వెలుగు కార్యక్రమంపై మంగళవారం అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం జరుగుతున్న దృష్ట్యా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసుకోవాలని, ఇప్పటికే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైద్యాధికారి ధర్మతేజ, సాంబశివరావు, యాతాకుల మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ కాలం పొడిగింపు హర్షణీయం

నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పదవీ కాలాన్ని పొడిగించడం హర్షణీయమని బిజెపి వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. నడ్డా నాయకత్వంలో దేశ వ్యాప్తంగా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఎన్నో రాష్ట్రాల్లో బిజెపి అధికారం చేపట్టిందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ విజయాలు సాధిస్తుందన్నారు. ఆయన పదవీ కాలం పొడిగింపు సమంజసమన్నారు. తెలంగాణలో కూడా బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు నడ్డా నాయకత్వ ంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తారన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన పదవీ కాలాన్ని పెంచుతూ ఏకగ్రీవంగా తీర్మానించడం హర్షణీయమన్నారు.

## జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 19న చిట్యాలలో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇంచార్జి బి. సైదులు కోరారు. స్థానికంగా మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాజన నేత మందకృష్ణ మాదిగ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున అన్ని విభాగాల నుండి ఎక్కువ సంఖ్యలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభి, నవీన్‌కుమార్, గోపి, రాజు, వంశీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై అవగాహన సమావేశం

కనగల్, జనవరి 17 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందికి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ నెల 19న కనగల్, పర్వతగిరి గ్రామాల్లో ఉదయం 9 గంటలకు కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జోరుగా రైతు సంఘం సభ్యత్వాలు

నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త

సిపిఎం ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వాలు జోరుగా కొనసాగాయి. మండలంలోని ఎనుగులదోరి గ్రామంలో 500 రైతులనుండి సభ్యత్వం ఇవ్వడం జరిగిందని రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.రైతుల హక్కుల కొరకు పోరాడే తమ పార్టీపై వారికి ఉన్న నమ్మకమే సభ్యత్వాలకు ప్రామాణిక అని అన్నారు.కార్యక్రమంలో అనుబంధ సంఘాల జిల్లా , మండల నాయకులు చెరుకు పెద్దులు, గాలి నర్సింహ్మా, పన్నాల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన కారు

పెద్దవూర, జనవరి 17 ప్రభాతవార్త:



మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టిన సంఘటన మండలంలో సాగర్ హైవేపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జున పేటకు చెందిన పాత్లావత్ హేమా, అతని కుమారుడు బిచ్చులు కలిసి తమ యొక్క మోటార్ సైకిల్‌పై అల్వాల గ్రామం నుండి వారి గ్రామానికి వెళ్తుతుండగా మార్గం మధ్యలో పెద్దవూర మండలం సమక్క సారక్క సమీపంలోకు వెళ్లగా సాగర్ వైపు నుండి వస్తున్న కారు గల డ్రైవర్ ఉత్సల మూరి కేశవరెడ్డి అను అతను కారు అజాగ్రత్తగా నడిపి హేమ్లా యొక్క మోటార్ సైకిల్ ఢీకొట్టాడు. దీంతో పాటు మరో స్కూటీపై ఉన్న భార్యభర్తలకు కూడా గాయాలు అయ్యాయి. హేమ్లా కుమారుడు మాత్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ అమలు చేయాలి

నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త

టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేటికీ టిఆర్ఎస్ కాదుగా బిఆర్ఎస్ కూడా అమలు చేయలేరపోతుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం లో ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను బిఆర్ఎస్ నేర వేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.డబల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, రేషన్ కార్డుల జారీ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి చేసి వెంటనే లక్షల ఎకరాలకు సాగు నీరందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ ఆహార భద్రతా కార్డుల జారీ నిలిపివేయడం వల్ల ఎందరో పేద మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మాజి మండల కార్యదర్శి గాలి నర్సింహ్మా, మండల కమిటి సభ్యులు, నాయకులు చింతపల్లి బయ్యన్న, నన్నే సాబ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, శంకర్ రెడ్డి, సోమనబోయిన సైదులు, భగవంత్ రెడ్డి పాల్గొన్నారు.



# ఆర్తులకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి-ఎమ్మెల్యే

## బిఆర్ఎస్ ఆకర్షితులై భారీగా చేరికలు

నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త

ఆర్తులకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నియోజక వర్గ పరిధిలోని రామన్నపేట మండలం లోని బాచుప్పల గ్రామానికి చెందిన పిండి నర్సింహ్మా అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి 1,00,000/- రూపాయల ఎల్ఓసి చెక్కును నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



భారీగా చేరికలు:

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని జాతీయ స్థాయిలో అమలు చేసి తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే ఆశయానికి ఆకర్షితులై ప్రజలు భారీ ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని రామన్నపేట మండలం ఇంద్రపాల నగరం కు చెందిన మేస్త్రీ సంఘం సొసైటీ ఇంద్రపాలశంకర్, ట్రాక్టర్ డ్రైవర్స్ యునియన్ సభ్యులు తంగడపల్లి ఎల్లయ్య, మంటి మల్లేశ్:, నల్ల రమేశ్, సంబోగు స్వామి, కంబాలపల్లి అంజయ్య, పుట్టల ముత్యాలు, నీరుడు నరేశ్, మహేశ్, రవి, అశోక్, సిద్దయ్య, శేఖర్, సైదులు సహ 50 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

# సంస్కృతిని కాపాడేందుకు ఆర్ఎస్ఎస్ కృషి

చిట్యాల రూరల్, జనవరి 17 ప్రభాతవార్త

భారతదేశ చరిత్ర, సంస్కృతిని కాపాడేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కృషి చేస్తుందని ప్రముఖ వక్త, జిల్లా ప్రచారక్ వట్టేటి భూమేష్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఆర్ఎస్ఎస్ సావర్కర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలకు ఆయనతో పాటు దేవాలయ మాజీ చైర్మన్ కామాటి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ భారతీయులందరూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సూచించారు. సంక్రాంతి పేరులోనే కాంతి దాగి ఉందని, అందరి జీవితాల్లో వెలుగులు పంచేది ఈ పండుగ అన్నారు. పంట దిగుబడులు, రంగవల్లులు, పిండి వంటలు, సూర్యుని ప్రయాణ గమనం ఇలా ప్రతి అంశాన్ని స్పృశించే నేపథ్యం ఉన్న తెలుగు వారి పండుగల్లో, అంతర్లీనంగా దాగి ఉన్న ఎన్నో విషయాలు ఉన్నాయని వాటిని భావితరాలకు తెలియ జేస్తూ అంతరార్థాన్ని వివరించి కొనసాగించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి ఖండ కార్యవాహ నార్సింగ్ రాజు, స్వయం సేవకులు బొడిగె అంజయ్య గౌడ్, విహెచ్‌పి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి గరిషే చిట్టిబాబు, ముఖ్య శిక్షక్ మాలిగె రాంచరణ్, గ్రామీణ వికాస్ ప్రముఖ్ ఉయ్యాల హరికృష్ణ, స్వయం సేవకులు పాల్గొన్నారు.



# పాలకుల చర్యలు తిప్పికొట్టేందుకు ఐక్య పోరాటాలు చేయాలి

చిట్యాల రూరల్, జనవరి 17 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేసే ప్రజా సంఘాలలో అధిక సంఖ్యలో చేరాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలక పక్షాల చర్యలను తిప్పికొట్టేందుకు వివిధ సంఘాలు ఐక్యంగా ఆందోళనలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాలు బలహీన పడడం వల్లనే పాలకపక్షాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు ఆరూరి శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వివిధ ప్రజా సంఘాల నాయకులు లడే రాములు, నెల్లికంటి నర్సింహ, ఆరూరి శంభయ్య, అవిశెట్టి నర్సింహ, సుర్కంటి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాగర్‌లో కంటి వెలుగు కార్యక్రమం

నాగార్జునసాగర్, జనవరి 17 ప్రభాతవార్త:




నాగార్జునసాగర్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం సెయింట్ జోసఫ్ పాఠశాల నందు స్థానిక మున్సిపల్ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ప్రారంభించినట్లు మున్సిపల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్రీడా పోటీలను సందర్శించిన ఎమ్మెల్యే

మాడ్గులపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండల కేంద్రంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను మంగళవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసు కుని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో కబడ్డీ పోటీల్లో పాల్గొని గెలుపు ఓటమిని ఒకే విదంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తూనం రవి, పుల్లెంల ఏడుకొండల్, కందిమల్ల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన మహేందర్‌రెడ్డిని సన్మానించిన మాజీ మంత్రి జానా

పెద్దవూర, జనవరి 17 ప్రభాతవార్త:



బోనోతుల గ్రామమైన వ్యవసాయ కుటుంబంలో కొప్పుల శేఖర్‌రెడ్డిలక్ష్మమ్మ గార్ల దంపతులకు జన్మించిన కొప్పుల మహేందర్‌రెడ్డిని మంగళవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకులు కావని మహేందర్‌రెడ్డి నిరూపించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఉన్నతమైన ఉస్మానియా యునివర్సిటీలో ఎంబిబిఎస్ సాధించడం మంచి శుభపరిణామం అన్నారు. యువత తమ ఆశయాలను సాధించడం కోసం కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌జడ్పీచైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీపీఎం ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు

వేములపల్లి, జనవరి 17 ప్రభాతవార్త:



సీపీఎం పార్టీ అనుబంధ ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళ వారం వేములపల్లి మండల కేంద్ర ఎస్‌సీస్సీ క్యాంపు దుర్గానగర్‌లో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సభ్య త్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు పాల్వాయి రాంరెడ్డి, ఐద్వా మండల కార్యదర్శి చల్లబోట్ల చైతన్య, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, మండల కమిటీ సభ్యుడు చల్లబోట్ల ప్రణీత్‌రెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొంగర్ల వెంకటయ్య, సిఐటియు మండల కార్యదర్శి కోడిరెక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ ఆచార్య ప్రసంగం

నాగార్జునసాగర్, జనవరి 17 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ అంతర్జాతీయ బుద్ధవనం నందు గురువారం భిక్షు సంఘసేన ఆధ్వర్యంలో మహా కరుణ అనే అంశంపై బుధవారం సమావేశ మందిరం నందు ప్రసంగించినట్లు బుద్ధవనం అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# జోరుగా రైతు సంఘం సభ్యత్వాలు

నార్కట్‌పల్లి, జనవరి 17 ప్రభాతవార్త

సిపిఎం ఆధ్వర్యంలో రైతు సంఘం సభ్యత్వాలు జోరుగా కొనసాగాయి. మండలంలోని ఎనుగులదోరి గ్రామంలో 500 రైతులనుండి సభ్యత్వం ఇవ్వడం జరిగిందని రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్సార్ వెంకటేశ్వర్లు అన్నారు. రైతుల హక్కుల కొరకు పోరాడే తమ పార్టీపై వారికి ఉన్న నమ్మకమే సభ్యత్వాలకు ప్రామాణిక అని అన్నారు. కార్యక్రమంలో అనుబంధ సంఘాల జిల్లా, మండల నాయకులు చెరుకు పెద్దులు, గాలి నర్సింహ్మ, పన్నాల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనుకు ఆత్మీయ సన్మానం

**ఆలేరుటౌన్, జనవరి 17, (ప్రభాతవార్త):**
ఆలేరు పట్టణానికి చెందిన యువకవి, రచయిత, సీనియర్ పాత్రికేయులు, యువజన అవార్డు గ్రహీత తిరునగరి శ్రీనుకు ఉస్మానియా యూనివర్సిటి నుండి పీహెచ్డి చేసి, డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆలేరు ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎండి కుర్షిద్ పాషా ఆధ్వర్యంలో శాలువాకప్పి పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించి మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుర్షిత్ పాషా మాట్లాడుతూ ఆలేరు కు చెందిన తిరునగరి శ్రీనుకు డాక్టరేట్ రావడం అభినందనీయమని అన్నారు. వందకు పైగా అవార్డులను అందుకున్న, గర్వం ఎరుగని వ్యక్తిత్వం ఆయనది అని, కవిగా రచయితగా యువ అవార్డు గ్రహీతగా, సమాజానికి ఎన్నో సేవలందించి, అంబేద్కర్ యూనివర్సిటీలో ఎంతో మంది విద్యార్థులకు స్థానాన్ని కల్పించి, సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్ఐ ఇద్రీస్ అలీ, పాత్రికేయులు వంగరి శివకుమార్, దాసి శంకర్, కూల్ల సిద్దులు, సాయి, పోతుగంటి సంపత్‌కుమార్, ముల్లెక్కల రవి, సిరిగిరి



స్వామి, బైరపాక స్వామి, చింతకింది వెంకటేశ్వర్లు, ఎర్రోజు రాజు, శ్రీకాంత్, వంశీరెడ్డి, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార యాత్ర

**నల్లగొండఅర్బన్,17,జనవరి,(ప్రభాతవార్త):**
నల్లగొండ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి కార్తీక్ ఆధ్వర్యంలో వందరోజుల బహుజన యాత్రలో భాగంగా బహుజనుడా మేలుకో,నల్లగొండ ఏలుకో అనే నినాదంతో బుధవారం యాత్ర చేపట్టనున్నట్లు ఆపార్టీ నాయకులు తెలిపారు.మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి బిఎస్పి జిల్లా అధ్యక్షులు ముఖ్యఅతిథిగా పూదరి సైదులు హాజరై మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికార లక్ష్యంగా ఈ యాత్ర సాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా బహుజన రాజ్యాధికార పోస్టర్‌ను ఆవిష్కరించారు.గడపగడపకు పార్టీని తీసుకెళ్లడం లక్ష్యంగా పనిచేస్తామని,గత పాలకుల అన్యాయాలను సాగనివ్వమని పలువురు నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళానాయకురాలు నర్రా నిర్మల,జోనల్ కన్వీనర్ ఇంద్రపల్లి కవిత,జిల్లా ఇన్చార్జ్ పంబాల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, జిల్లా మహిళా కన్వీనర్ గోసుకొండ కవిత,నియోజకవర్గ ఇంచార్జ్ వంటెపాక యాదగిరి, ఉపాధ్యక్షులు పెరిక అభిలాష్, కార్యదర్శి పందిరి సైదులు, పట్టణ



అధ్యక్షులు బబ్బొజ్జ నరసింహ,నల్లగొండ మండల అధ్యక్షులు దున్న లింగస్వామి,బాను,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



**ఆలేరుటౌన్, జనవరి 17, (ప్రభాతవార్త):**
పట్టణ కేంద్రంలో 5వ వార్డు క్రాంతినగర్‌కు చెందిన చింతకింది సత్యనారాయణ ఇటీవల మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకొని భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ యువజన సంఘం అధ్యక్షులు బాసని ఉమాకాంత్, కటకం బాలరాజు, అందె భరత్, దిలీప్, గుజ్జ కృష్ణ, తేజ, ఎండి లతీఫ్, బాసని ప్రశాంత్, మంత్రి నవీన్, బాసని ఉపేందర్, చందు, పెండెం ఉదయ్‌తేజ, కటకం కటకం సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**ఆలేరుటౌన్, జనవరి 17, (ప్రభాతవార్త):**



ఆలేరు పురపాలక సంఘం 7వ వార్డులో బొప్పిడి యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయాన్ని తెలుసుకొని సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బోట్ల సంపత్ సహమకారంతో సంఘమిత్ర సేవా సమితి సభ్యులు మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులను, బియ్యం అందజేశారు. అనంతరం ముప్పిడి యాదగిరి కుటుంబీకులు బోట్ల సంతపేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల శంకర్, కమిటీకారి కృష్ణ, కుళ్ల సిద్దులు, గుండు మదుసుధన్, ఎగ్గిడి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్,కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**నల్లగొండఅర్బన్,17,జనవరి,(ప్రభాతవార్త):**



నల్లగొండ విటి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి నియోజకవర్గానికి చెందిన 303మంది లబ్ధిదారులకు 1,35,65,700రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు.అదేవిధంగా మాడుగులపల్లి మండలానికి చెందిన 15 మందికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఇప్పటివరకు 5వేలమంది లబ్ధిదారులకు అత్యధికంగా 28కోట్ల సిఎంఆర్ నిధులు అందుకున్న నియోజకవర్గం నల్లగొండ అని, మరో 12వందల ఫైల్స్ త్వరలో క్లియర్ అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలీ, కటికం సత్తయ్యగౌడ్, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బుగోని రమేష్ గౌడ్, కనగల్, తిప్పర్తి ఎంపిపిలు, సింగిల్ విండో చైర్మన్‌లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా

**తిప్పర్తి,17జనవరి,(ప్రభాతవార్త):**



బాధిత కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ ,ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ ఆపద్బంధువు అయ్యారు.బిఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్.మండలంలోని మామిడాల గ్రామంలో కొత్తపల్లి లచ్చయ్య చూపు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ఉండటంతో విషయం తెలుసుకున్న రామరాజు యాదవ్ 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా మండలంలోని గోదావరి గూడెంలో అదే గ్రామానికి చెందిన పంగారక్క శ్రీను ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి శ్రీనుచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం సర్వారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బుర్రి మహేష్ గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనే విషయం గ్రామస్తులద్వారా తెలుసుకుని ఆ కుటుంబానికి 5వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆవుల జానయ్యయాదవ్, కొత్తపల్లి రవి, జంతిక సాయిలు, దామెల్, రాంబాబు, లింగస్వామి, నాగరాజు, శ్రీను, బొల్లెద్దు మహేష్, కార్తీక్ ,శంకర్ పాల్గొన్నారు

# తోటి విద్యార్థులు చేయూత

**మోతె, జనవరి 17, (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని కర్కాల్లగూడెం గ్రామంలో తమ చిన్ననాటి స్నేహితుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి మేమున్నామంటూ పదో తరగతి విద్యార్థులు మంగళవారం చేయూత నిచ్చి ఆదుకున్నారు. షేక్ నాగుల్ మీరా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తనతో పాటు కలిసి చదువుకున్న పదో తరగతి విద్యార్థులు 34 వేల రూపాయలు అందచేసి కుటుంబాన్ని ఆదుకున్నారు. వీరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బానోత్ గాంది, సీఐ రెడ్డి మల్ల వీరబాబు, బ్యాంక్ క్యాషియర్ శ్రీహరి, ఫోటోగ్రాఫర్ పోగుల రమేష్, శ్రీనివాస్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ అభివృద్ధికి సహకారం

## .లక్షా116 విరాళం అందజేసిన రామరాజు యాదవ్

తిప్పర్తి,17జనవరి,ప్రభాతవార్త: ఆలయాల అభివృద్ధికి తనంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నల్లగొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు,ఆర్కెవిస్ ఫౌండేషన్ చైర్మన్,కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. మంగళవారం తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలో నూతనంగా నిర్మించే శివాలయంలోగ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి తనవంతుగా లక్ష 116రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా మండలంలోని సర్వారం గ్రామంలో తిరుపతమ్మ మాలధారణ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్వాములు ఆయనను పూలమాలతో సత్కరించి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి పెంపొందించుకోవాలని, తిరుపతమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దు నాగరాణి, అంబేద్కర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ఆవుల



జానయ్యయాదవ్, ఆలయ చైర్మన్ చెన్నకేశవులు, శ్రవణ్, కొత్తపల్లి ప్రభాకర్, సందీప్ లింగస్వామి, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# డాడీస్ రోడ్ స్టిక్కర్స్

నల్లగొండ కల్చరల్,17,జనవరి,ప్రభాతవార్త:



స్థానిక ఎస్పిటి మార్కెట్లో 58షాప్లో సేఫ్టీ సొల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం డాడీస్ రోడ్ స్టిక్కర్స్, ఆఫ్ కార్యాలయాన్ని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డి ప్రారంభించారు. ఈ స్టిక్కర్స్ ప్రజలకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. డాడీరోడ్ స్టిక్కర్స్ ప్రజలకు, వెహికల్ ఉన్న ప్రతి ఒక్కరికి రెండు విధాల ఉపయోగపడుతుందని మేనేజర్ గద్దపాటి రవి అన్నారు.

# కరపత్ర ఆవిష్కరణ

నల్లగొండ కల్చరల్,17,జనవరి,ప్రభాతవార్త:



విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 19న జరిగే విద్యార్థి సింహగర్జనను విజయవంతంచేయాలని బిసి విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ, ఉద్యోగ, విద్యార్థి సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ కవులు, మేధావులు, కళాకారులు, విద్యార్థులు, నిరుద్యోగులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సింహగర్జనను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్ గౌడ్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంగూరి నారాయణ యాదవ్, కార్యదర్శి వి. సైదులు, మిర్యాల వెంకటేశం, జక్కల మల్లేషయాదవ్, కారింగ్ నరేష్, రవికుమార్ యాదవ్, కుంభంపాటి లక్ష్మీదుర్గ, రామన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న వాసవి, వనితాక్లబ్ల ప్రమాణ స్వీకారమహోత్సవం

నేరేడుచర్లటౌన్ జనవరి 17 ప్రభాతవార్త: ఈనెల 19న నేరేడుచర్ల వాసవి, వనితాక్లబ్ల 21వ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఎస్ఆర్కె అపార్ట్మెంట్లో నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలతలు మంగళవారం తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ముఖ్య అతిథులుగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోటా శ్యామ్ప్రసాద్, డిస్ట్రిక్ట్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, అతిథులుగా మాజీ గవర్నర్ కోటగిరి రామకృష్ణ, క్యాబినెట్ సెక్రటరీ వీరవెల్లి సతీష్, క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, వైస్ గవర్నర్ రాచర్ల కమలాకర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, రీజియన్ చైర్మన్ రాయపూడి భవాని, జోన్ చైర్మన్ భువనగిరి లావణ్య, ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్రావు, పొత్నాయి రమేష్, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, సోమప్ప ఆలయ కమిటిచైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి హాజరవుతారు. వాసవిక్లబ్ అధ్యక్షులుగా కొత్త లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా గజ్జెల కోటేశ్వరరావు, కోశాధికారిగా పొలిశెట్టి అశోక్, వనితక్లబ్ అధ్యక్షురాలిగా వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా పొలిశెట్టి సంధ్య, కోశాధికారిగా ఈగా భాగ్యలక్ష్మి, పీఆర్వోలుగా టిఎన్.స్వామి, ఈగా శ్రీనివాసరావులతోపాటు 22 మంది ఉపాధ్యక్షులు, 16మంది సహాయ కార్యదర్శులు, 26మంది కార్యవర్గసభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి వాసవి వనితాక్లబ్ సభ్యులు, మండల, పట్టణ ఆర్యవైశ్యం సంఘంసభ్యులు సకాలంలోహాజరై విజయవంతం చేయాలని కోరారు.





# ఘనంగా సామూహిక సత్యదేవుని వ్రతాలు

మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త: స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామివ్రతాలు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహచార్యులు, లక్ష్మీతరుణాచార్యులు, కృష్ణమోహనాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

## - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 17 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు భరోసా కల్పిస్తుందని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆమె నేరేడుచర్లలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండిమంజూరైన చెక్కులను కె.లక్ష్మమ్మ రూ.16 వేలు, అబ్బాస్ అలీ రూ.30 వేలు, కాటయ్యకు రూ.40వేలు మంజూరు కాగా చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి సహాయపడుతూ నూతన వెలుగులు నింపుతుందన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నిరంతరం ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్, వల్లంశెట్ల రమేష్బాబు, ఇంజమూరి రాములు, రాజేష్, గంట సైదులు, పి.శ్రీకాంత్, కొణతం ఆదిరెడ్డి, వెంకన్న, బుడిగె చంద్రయ్య, ఇంజమూరి శ్రీను, బుడిగె చంద్రయ్య, జాన్, సైదులు, మహేష్, సుందరయ్య, సైదిరెడ్డి, ఇంజమూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు కంటి వెలుగు సేవలు అందించాలి



మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం జరిగిన కంటి వెలుగు మండలస్థాయి శిక్షణ సదస్సు మాస్టర్ట్రైనర్ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డా.నిరంజన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరికీ కంటి వెలుగు పథకం సేవలు సక్రమంగా అందించాలని, ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కంటిఅద్దాలు, ఉచిత కంటి ఆపరేషన్లు ప్రజలకు శ్రద్ధగా అందించాలని కోరారు. వైద్యసిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. కంటి వెలుగు పథకం గురించి సుదీర్ఘంగా వివరించి శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సులో మండల వైద్యాధికారి డా.ప్రేమ్సింగ్, అన్ని గ్రామాల వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

హుజూర్నగర్రూరల్ జనవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆర్డివో వెంకారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఎండి.నిరంజన్లు అన్నారు. మంగళవారంమండలపరిధిలోని అమరవరం గ్రామం నందు కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వయసు వారందరు కంటి వెలుగు కేంద్రాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, గ్రామసర్పంచ్ సుజాత అంజిరెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, ఎంపివో మౌలానా, ఎస్యువో అంజయ్యగౌడ్, ఉదయగిరి, శ్రీనివాస్, విజయ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టాఫీస్‌లో కొత్తగా గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ



**హుజూర్‌నగర్ జనవరి 17 ప్రభాతవార్త**

పోస్టాఫీస్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీని ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులకు మంగళవారం కల్పించడం జరిగింది. ఈ ప్రీమియం ఒక్కొక్కరికి రూ.390లచొప్పున 20 మందికి రూ.7,950లను పోస్టాఫీస్ అధికారి రవికి సొసైటి ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను చెల్లించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఓపెన్‌ఐస్ సొసైటిలో పని చేస్తున్న సభ్యులకు ఉచితంగా రూ.10లక్షల ప్రమాద బీమా కల్పించడం జరిగిందని రానున్న రోజు ల్లో ఓపెన్ ఐస్ సొసైటిలో పని చేస్తున్న మిగతా 80 మంది సభ్యులకు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోస్టాఫీస్ అధికారి రవి మాట్లాడుతూ రూ.399ల ప్రమాదబీమా పథకంలో యాక్సిడెంట్ డెత్ బెనిఫిట్, శాశ్వత పూర్తి వైకల్యం, శాశ్వత పాక్షిక వైకల్యం ఈ మూడింటిలో ఏది జరిగినా రూ.10 లక్షల బీమా వర్తిస్తుందని, ఎడ్యుకేషన్ బెనిఫిట్ కింద రూ.1 లక్ష పిల్లల చదువుల కొరకు వసా ్తయన్నారు. ఈ అవకాశా న్ని ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. ఇంతవరకు మనదేశంలోనే మొదటిసారిగా ఒక స్వచ్ఛంద సేవా సంస్థలో పని చేస్తున్న సభ్యులకు ఈ రూ.10 లక్షల ఇనూ ్రరెన్స్ పథకాన్ని వర్తింపజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు ఇందిర, ఉమ, మురళి, శ్రీనివాస్, రవీందర్, వెంకన్న,లక్ష్మణ్, శివ, దస్తగిరి, జానీ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**నేరేడుచర్లరూరల్ జనవరి 17 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా పంచాయితీ అధికారి ఎన్.యాదయ్య అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో బిక్కసాని కృష్ణకుమారి ట్రస్ట్ భవనాన్ని కంటి వెలుగు పరీక్షలు నిర్వహించడానికి పరిశీలించిన సందర్భంగా ఆయనమాట్లాడుతూ కంటి సంబంధించిన సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకొని అవసరమైన కళ్ల అద్దాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర ్పంచ్ సుంకర వాణిశ్రీరామ్మూర్తి, ఎంపిటిసి ఎల్లబోయిన లిం గయ్య, ఎండివో శంకరయ్య, ఎంపివో విజయకుమారి, వైద్యాధికారి సీత మహాలక్ష్మి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# టర్ ప్లాంట్‌పై మున్సిపాల్ కమీషనర్‌కు ఫిర్యాదు



**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో ఉన్న వాటరన ప్లాంట్‌పై మున్సిపాలిటీ కమీషనర్ కందుల వీరారెడ్డికి సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ , కడారి శంకర్‌లు మంగళవారం వినతి పత్రం అందజేశారు. జుగ్రామ పంచాయతీ నిధులతో 2011లో ప్రారంభించిన వాటర్ ప్లాంట్ మున్సిపాలిటీ స్వాధీన పరుచుకున్నారా లేక ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారా వివరణ ఇవ్వాలని వాటర్ ప్లాంట్ ప్రైవేటు అని చెబుతూ పన్ను వసూలు చేయకుండా మున్సిపాలిటీ సిబ్బందితో నడిపించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. మీషనర్ వాటర్ ప్లాంట్‌కు పన్ను వేయకపోవడం సరికాదని, సదరు వాటర్ ప్లాంట్ ప్రభుత్వానిదా, ప్రైవేటు వ్యక్తులదా స్పష్టత ఇవ్వాలని కోరారు.

# జానపద కళాకారుడు కందుకూరి మల్లేష్ మృతి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తెలంగాణ ఉద్యమ జానపద కళాకారుడు కందుకూరి మల్లేష్(32) మృతి చెందాడు. కుటుంబ



సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన కందుకూరి మల్లేష్ హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ జీవితం కొనసాగిస్తున్నారు. ఈనెల 9వ తేదీన రాత్రి 9 గంటలకు అక్కడ విధులు ముగించుకుని తన మోటార్ బైక్‌పై తిరిగి వస్తున్న క్రమంలో మండలంలోని జలాల్పురం గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో మల్లేష్ తీవ్ర గాయాలయ పాలయ్యాడు. అటుగా వెళుతున్న ప్రయాణికులు చూసి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. ఎస్సై సైదిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. తలకు తీవ్ర గాయమైన మల్లేష్ కోమాలోకి పోయాడు హైదరాబాదులోని గవర్నమెంట్ హాస్పిటల్లో ఆయన చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఎస్సై సైదిరెడ్డి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మల్లేష్ భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మల్లేష్ ప్రజాసేవలో, డప్పు కళాకారుడిగా, జానపద గాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో ధూంధాలు నిర్వహించి ప్రజల మన్నులు పొందిన మల్లేష్ చనిపోవడంతో మండలంలోని ప్రజలంతా తీవ్ర ద్రిగ్భంతికి గురయ్యారు. వీరి కుటుంబాన్ని సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్‌రెడ్డి పరామర్శించి పైల ఫౌండేషన్ ద్వారా రూ.5వేలు తన సొంత నిధులు రూ.20వేలు కుటుంబ సభ్యులకు అందించారు.

# ముగిసిన జాతీయ భద్రతా వారోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 17 ప్రభాతవార్త**



జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆద్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ట్రాఫిక్ సిఐ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు సరిగ్గా ఉన్నప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టడం సాధ్యమౌతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం సుమారు 200 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలు, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ సిబ్బంది రాజేందర్, మేనేజర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి సంతోష్, టోల్ మేనేజర్ రామకృష్ణ, సాంబశివరావు తదితరులున్నారు.

# అంజనేయస్వామి అలయంలో ఎమ్మెల్యే భగత్ పూజలు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 17:**



హాలియా మున్సిపాలిటీలోని అంజనేయస్వామి అలయంలో మంగళవారం ఎమ్మెల్యే నోముల భగత్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి అకుపూజ అర్చకులు మురళిశర్మచే నిర్వహించారు. కార్యక్రమంలో త్రిపురారం మండల అధ్యక్షులు బోనూతల నరేందర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూదాన పోచంపల్లి, ప్రభాతవార్త:**



భూదాన్ పోచంపల్లి మంగళవారం శాంతినికేతన్ హైస్కూల్ 2010-11 ఎస్ఎస్సీ బ్యాస్ విద్యార్థులు జిబిఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో అపూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులందరినీ సన్మానించి అనంతరం కేక్ కట్ చేసి తమ చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. అనంతరం ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కే.దామోదర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సోమవరపు లక్ష్మీనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, సోమవరపు లత, పవిత్ర, ఆర్గనైజేషన్ జి.నరేందర్, శిరీష, దొడ్డమోని దినేష్‌యాదవ్, డి.శ్రీకాంత్, ఎం.మణిదీప్‌రెడ్డి, ఎం.శేఖర్‌రెడ్డి, ఎం.మాధవరెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, భవాని, మమత, ఉష తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణకే కంటి వెలుగు: స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 17:**



అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హాలియాలోని ఎంపీడీవో కార్యాయలంలో మండల అధికారులతో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేటి నుండి మండలంలోని అన్నారం, మారేపల్లి, పులిమామిడి గ్రామాల్లో ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్‌ఎమ్‌లు, అశా వర్కర్లు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామంలో 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మూడు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగులో రోజుకు 300 మందికి పరీక్షలు చేయనున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఈనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు చల్మారెడ్డిగూడెం గ్రామంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, తహసీల్దార్ మంగా, ఎస్.ఐ. క్రాంతికుమార్, మెడికల్ అఫీసర్ రామకృష్ణ, అశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్‌పాసుల పంపినీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగులకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన స్వాతి ఉచిత బస్‌పాసుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం బస్టాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్సు పాసులు తీసుకున్న వారిలో దివ్యాంగుల సమన్వయ కమిటీ జిల్లా సభ్యుడు ఎల్లోజు వెంకటేశ్వర్లు, కోట రామస్వామి, ఆకుల నరసింహా, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రాష్ట్రంలోని నిరుపేదలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, యువనాయకుడు శ్రీనుబాబు ఆదేశాల మేరకు యూత్‌కాంగ్రెస్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ చెప్పిన విధంగా పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇంత వరకు ఇవ్వలేదని, ఎస్సీలకు మూడెకరాల వ్యవసాయభూమి ఇవ్వలేదని, లక్షరూపాయల రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరగటం లేదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఖానాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన యూత్ కమిటీ అధ్యక్షునిగా పెగడ రాజు, ఉపాధ్యక్షులుగా జంజర్ల శ్రావణ్,బాష నది,ప్రధానకార్యదర్శి పర్శవేన సంజయ్, కార్యదర్శి నారమళ్ల మహేశ్, కోశాధికారిగా శ్రీమంతుల అఖిల్, ప్రచారకార్యదర్శులుగా నారమళ్ల రాకేశ్, దొరగోర్ల సాయితేజ, సహాయకార్యదర్శిగా చంద్రగిరి సంపత్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ సీమంతుల ఓదెలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, బిసిసెల్ మండల ఉపాధ్యక్షుడు భాష అశోక్, పెద్దపల్లి జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు బ్యాట్లు పంపిణీ చేసి యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు

*మంథని - ప్రభాతవార్త*

మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో జరుగుతున్న గంగాపురి ప్రిమియర్ లీగ్ (జిపిఎల్) క్రికెట్ టోర్నమెంటులో ఆడుతున్న క్రీడాకారులకు మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, యువ నాయకుడు శ్రీనుబాబు సూచనల మేరకు తాము క్రీడాకారులను ప్రోత్సహించటానికి బ్యాట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు మరింత ఉత్సాహాంగా క్రీడల్లో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, దోరగోర్ల శ్రీనివాస్,తాటిసమ్మయ్యగౌడ్, ఎరుకుల రమేశ్‌బాబు, ఆగె రమేశ్,, ఎరుకల సంపత్, జంజర్ల శ్రవణ్,పులి వంశీ, బాణాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మంథని - ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభం అవుతుందని దీనిని ప్రజలువిజయవంతం చేయాలని గద్దలపల్లి పిహెచ్‌సి వైద్యురాలు శంకరాదేవి తెలిపారు. ఉదయం 9గంటలకు ఈ కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఇదే రోజు మండలంలోని ధర్మారం గ్రామంలో, సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభం అవుతుందని వీటిని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కంటివెలుగు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకరావాలని కోరారు.

## సకాలంలో సోషల్ ఆడిట్ నిర్వహించి ఉపాధికూలీలకు న్యాయం చేయండి

**- నాగారం సర్పంచ్ బూడిద మల్లేశ్**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వార గ్రామాల్లో ఆహార ఉత్పత్తుల నిల్వకోసం గోదాముల నిర్మాహణ తదితర పనులు త్వరితగతిన చేపట్టేవిధంగా సకాలంలో ఉపాధిహామి సోషల్‌ఆడిట్ నిర్వహించి ఉపాధిహామి పనులు ప్రారంభం అయ్యే ఏలా చూడాలని నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్ కోరారు. మంగళవారం నాగారం గ్రామపంచాయితీలో గ్రామస్థాయి ఉద్యోగులతో ఆయన ప్రభుత్వ పథకాలపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధిహామి పనులపైన సోషల్‌ఆడిట్ ఆలస్యం కావటంతో అనేక పనులు పెండింగ్‌లో వద్దాయని ఉపాధికూలీలు నష్టపోయారని ఈ సారి త్వరగా పూర్తిచేసి గ్రామాల్లో ఉపాధి పనులు జరిగే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామంలోని రైతులకు డ్రం సీడర్ల వినియోగంపై అవగాహన కల్పించేవిధంగా చూడాలని ఆయన కోరారు. ఎస్సారెస్పీ కాలువల్లో డీసిల్టు తీసి రైతుల పొలాలకు సాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. గ్రామంలోని ప్రజారోగ్యం గురించి ఆశవర్కర్లు,, ఎఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో స్రవంతి, కార్యదర్శి అనిల్, వర్క్ ఇన్స్‌స్పెక్టర్ సదానందంతో పాటు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్దిలో కరీంనగర్ పట్ల వివక్ష చూపుతున్న ప్రభుత్వాలు

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి**

*కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :*



కరీంనగర్ జిల్లాలో విద్యాభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం ఆరోపించారు. విద్యాహబ్ కేంద్రంగా జిల్లాను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఆరు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నప్పటికి,ఒక్క ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను జిల్లాలో ఏర్పాటు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు విద్యా అందుబాటులోకి వస్తుందన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## తాగుడుకు బానిసై అప్పుల బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మద్యానికి బానిసై చేసిన అప్పులు తీర్చలేక మడిపల్లి ప్రేమ్ కుమార్ (30) అనే యువకుడు సోమవారం తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో నివాసముంటున్న మడిపల్లి ప్రేమ్ కుమార్ బండలు పరిచే పనిచేస్తూ జీవించేవాడని, ఈ క్రమంలోనే మద్యానికి బానిసై అప్పులు చేస్తూ అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మృతుడి మద్యానికి బానిసై పండుగ రోజు మందు తాగడానికి డబ్బులు లేక తన భార్య సంధ్యకు తెలియకుండా ఆమె సెల్ఫోన్ తీసుకు వెళ్ళి అమ్ముకుని మద్యం సేవించి ఇంటికి వచ్చాడని విషయం తెలుసుకున్న మృతుడి భార్య సెల్ఫోన్ అమ్మి మద్యం తాగాల్సిన అవసరం ఏమున్నదని భర్తను అడిగి నేను మా పుట్టింటికి వెళ్తున్నామని చెప్పి తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఆమె పుట్టింటికి వెళ్ళిన్నట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. ఇంత జరిగాక జీవితంపై విరక్తి చెందిన ప్రేమ్ కుమార్ తన ఇంటి ఆవరణంలోనే చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తండ్రి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. దిక్కుమాలిన తాగుడుకు బానిసై వచ్చిని సంసారాన్ని విచ్చిన్నం చేసి భార్యను ఇద్దరు పిల్లలను అనాధులుగా చేసి చనిపోయిన ప్రేమ్ కుమార్ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా మెపా ఉపాధ్యక్షులుగా బొజ్జ నర్సయ్య నియామకం

*మల్యాల, ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బొజ్జ నర్సయ్యను నియమించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చురుకుగా కొనసాగుతున్న బొజ్జ నర్సయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్, కార్యదర్శి పులి దేవేందర్ లు నిర్ణయం తీసుకోగా ఈ మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సదయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... జిల్లాలో ముదిరాజుల అభివృద్ధి కోసం రిజర్వేషన్ సాధన కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తన నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యునిగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుడు బెజ్జంకి నాగరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జమ్మికుంట ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య బెజ్జంకి శకుంతలకు రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భీమన్న మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి ఆ భగవంతుడు మానసిక ధైర్యం అందించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి గారపల్లి రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు వేముల అశోక్, మాచినపల్లి గోపి, కోశాధికారి అప్పాల సదానందం, సభ్యులు నాగేశ్వర్ రావు, తిరుపతి, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లి ఉప సర్పంచ్‌గా గుండెకారి రాము

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా గండెకారి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ కల్పన సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించగా 8 మంది వార్డు సభ్యులకు గాను ఏడుగురు వార్డు సభ్యులు హజరయ్యారు. ఉప సర్పంచ్ అభ్యర్థి మినహా ఓటింగ్‌లో ఆరుగురు వార్డు సభ్యులు పాల్గొని గుండెకారి రాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిడిఓ కల్పన, ఎంపిఓ సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, వార్డు సభ్యులు మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, గుండెకారి సరోజన, తొర్నె సంజీవరావు, సూరం రవీందర్, శనిగరపు స్రవంతి, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ కో ఆర్డినేటర్ డీసిసి వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్ చారి అధ్యక్షతన మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ కమిటీలను నియామించారు. ఈ సందర్భంగా టేకుర్తి, గడ్డివానిపల్లి, సీతంపేట, బూజునూరు, వంతడుపుల గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా జనవరి 26 నుండి రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాత్సే హాత్ జూడో అభియాన్ పాదయాత్రకు మద్దతుగా ఎక్కడి వారు అక్కడే వారి గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేయాలి అని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, వచ్చే ఎన్నికలలో హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీడని మిస్టరి పోలీస్‌స్టేషన్ నుండి వడ్డి వ్యాపారి పరార్?

బాధితులు వారం క్రితమే వడ్డి వ్యాపారిని పట్టుకోని పోలీసుకు అప్పగింత

50 తులాలబంగారం రికవరి చేసినట్లు సమాచారం

మిస్టరీని చేదించాలని బాధితులు పోలీసులను వేడుకోలు




జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన రెగొండ నరేష్ జగిత్యాలలో వడ్డి వ్యాపారం నిర్వహిస్తు ఉండేవాడు. సూమారు వంద మంది పైనే నరేష్ కు డబ్బులు వడ్డికి ఇవ్వడమే కాకుండా, బంగారం కుదపెట్టి డబ్బులు తీసుకున్నారు. అంతే కాకుండా భూములు సేల్ డిడ్ చేసుకోని డబ్బులు ఇచ్చినారు. సుమారు 10 కోట్ల నుండి 20 కొట్ల పైననే అప్పులు చేసి 2021 సెప్టెంబర్‌లో మాసంలో నరేష్ కుటుంబ సభ్యులతో పారిపోయాడు. దీంతో భాదితులు అనేక మంది స్టేషన్‌లో పిర్యాదులు చేశారు ఎలాంటి ఆచూకి లభ్యంకాలేదు. కాగా గత వారం రోజుల క్రితం భాదితులు వల పన్ని హైద్రాబాద్‌లో లోని దిల్‌సుక్‌నగర్‌లో నరేష్‌ను పట్టు కోని జగిత్యాల పోలీసులకు అప్పగించారు.కాగా పోలీసులు నరేష్‌ను అదుపులోకి తీసుకోని లోతుగా విచారించినట్లు సమాచారం.ఈ విచారణలో నరేష్ , స్వర్ణకారులు, కోంత మంది వడ్డి వ్యాపారుల వద్ద బంగారం తాకట్టు పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. కాగా పోలీసులు వారి వద్ద నుండి తాకట్టు పెట్టిన బంగారం 50 తులాల పైనే రికవరి చేసినట్లు సమాచారం. అంతే కాకుండా నరేష్ జగిత్యాలకు వచ్చాడని తెలియగానే అనేక మంది భాదితులు పోలీస్ స్టేషన్ చేరుకోని సిఐ కిషోర్‌కు తమ గోడును విన్నవించుకోగా మీకు న్యాయం చేస్తానని భాదితులకు హామి ఇచ్చినట్లు సమాచారం. కాగా నరేష్ పరార్ అయినట్లు తెలియగానే నరేష్ భాదితులు మంగళవారం పోచమ్మవాడలో సమావేశం ఏర్పాటు చేసుకోని తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కాగా పోలీసులు బంగారం పోలీసులు రికవరి చేసినట్లు బాధితులు పేర్కొంటుడగా అబంగారం ఎవరి వద్ద ఉన్నది తెలియాలని, నరేష్ అసలు ఎక్కడ ఉన్నాడు అనే మిస్టరిని చేదించాలని, మాకు న్యాయం చేయాని భాదితులు పేర్కొంటున్నారు.

# వేధింపులు భరించలేక

## వివాహిత ఆత్మహత్య...

వేములవాడ, ప్రభాతవార్త :

వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వేములవాడ మండలం హన్మక్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం హన్మక్కపల్లి గ్రామానికి చెందిన కన్నం రాకేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమించాలంటూ వెంటపడుతుండడంతో బాలిక తల్లి పొత్తూరి సుమలత(33) తన కూతురి వెంట పడవద్దని చెప్పింది. దీంతో రాకేష్ అతడి బంధువు సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల జ్యోతి కలిసి పొత్తూరి సుమలతను తీవ్రంగా అవమానించి బెదిరింపులకు గురిచేస్తుండడంతో వారి వేధింపులు భరించలేక మంగళవారం ఉదయం 7 గంటలకు తన ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ తెలిపారు.

# పొలంలోనే ఆగిన రైతు గుండె..

కోనరావుపేట,ప్రభాతవార్త




కోనరావుపేట మంగళ్లపల్లిలో ఉప్పుల మల్లేశం(55) అనే రైతు గుండెపోటుతో మృతి చెందాడు.మంగళవారం మల్లేశం తన వ్యవసాయ పొలంలో గెట్టులు సమానం చేస్తున్న సమయంలో రైతుకు ఛాతీలో నొప్పిరావడంతో, పొలంలోనే కుప్ప కూలాడు. గమనించిన కుటుంబ సభ్యులు వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మల్లేశం మృతి చెందినట్లు వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతినికి భార్య భూలక్ష్మి,కొడుకు, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు.

# భక్తులకు కొంగు బంగారం

## వీరభద్రస్వామి దేవాలయం

-జెడ్పిటిసి పుల్కం అనురాధ నర్సయ్య

ప్రభాతవార్త,గంగాధర



గంగాధర మండలం కొట్లనర్సింహులపల్లి వీరభద్రస్వామి దేవాలయం భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తుందని గంగాధర జెడ్పిటిసి సభ్యురాలు పుల్కం అనురాధ నర్సయ్య అన్నారు. వీరభద్రస్వామి వార్షికోత్స వంలో భాగంగా జెడ్పిటిసి దంపతులు కుటుంబ సమేతంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు చేశారు. పూజారుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఆలయంలో భక్తులకు సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆలయ కమిటీకి సూచించారు. కోరిన కోర్కెలు తీర్చడంలో వీరభద్రస్వామి ప్రత్యేకత సంతరించుకున్నదని ప్రజలు నమ్ముతారని అన్నారు. ఆకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత మల్లారెడ్డి జెడ్పిటిసి దంపతులకు శాలువాతో సన్మానించారు.

# కొలనూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కొలనూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనతనంగా ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించారు. మంగళవారం మారు బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తిరుపతిగౌడ్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సతీష్‌గౌడ్, నాయకులు వెంకటేశం,బుర్ర పవన్,బొంబోతుల సత్తయ్య, నేరెళ్ల శేఖర్, బుర్ర శ్రీనివాస్,పులి మల్లేశం,సాయి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో తాళం వేసి ఉన్న రెండిండ్లలో దొంగతనాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో ఇండ్లకు తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్లలో రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు తాళాలు పగులగొట్టి దొంగతనం చేసినట్లు బాధితులు అల్లెపు రాణి, గంగుల నాగలక్ష్మిలు ఇచ్చిన ఫిర్యాధు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ అంటున్నారు. పండుగ పూట తల్లిగారింటికి, బంధువుల ఇంటికి వెళ్ళాల్సి రావడం, ఫలితంగా ఇంటికి తాళం వేసి వెళ్ళినట్లు, వచ్చి చూసే సరికి తాళం పగులగొట్టి ఇంటిలో ఉన్న వస్తువులు, బీరువాలో వస్తువులు చిందర వందర చేసి రెండు ఇండ్లలో బంగారం, వెండి వస్తువులు దొంగలు చోరీ చేశారని ఫిర్యాధులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. దాదాపు దొంగిలించిన సొత్తు విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దొంగలను వీలైనంత తొందరలో పట్టుకుంటామని, ప్రజలు వేరే ఊర్లకు వెళ్ళాల్సి వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఒకే రోజు రెండు దొంగతనాలు జరగడంతో చిగురుమామిడి గ్రామ ప్రజలు భయపడుతున్నారు. సీసీ పుటేజీల ఆధారంగా దొంగతనానికి సంబంధించిన వివరాలతో బాటు అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించే పనుల్లో పోలీసు శాఖ నిమగ్నమైందని ఎస్సై సుధాకర్ అంటున్నారు.

# సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాల సేకరణ



ప్రభాతవార్త, ఇల్లందకుంట:

భద్రాచలంలో కొలువైన శ్రీరామచంద్రునికి శ్రీరామనవమి సందర్భంగా జరిపే సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాల సేకరణలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన గజెల్లి రామకృష్ణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఉడతా భక్తిగా వడ్లను గోటితో వొలిచి తలంబ్రాలుగా మార్చి భద్రాచలం పంపియనున్నట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యంలో తాము పాలు పంచుకున్నందుకు వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నేటి నుండి కంటి వెలుగు ప్రారంభం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన చల్లూరు గ్రామంలో నేటి నుండి కంటి వెలుగు ప్రారంభంకానున్నట్లు ఎంపిడివో కె. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# భైంసాలో బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా

**- పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి**
**- బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో భైంసా మండల కేంద్రంలోని సందేశ్ కాంప్లెక్స్ వద్ద డబుల్‌బెడ్‌రూమ్ దరఖాస్తుదారులు, సొంతిళ్లులేని నిరుపేద ప్రజలతో బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బోస్లే మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పోకడలతో కూడిన పరిపాలనను చూసి రాష్ట్ర ప్రజలు అయోమయానికి గుర వుతున్నారని అన్నారు. మోసపూరిత ప్రకటనలతో రెండుసార్లు గద్దెనెక్కి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఒక్కొక్కరి నెత్తిమీద లక్షల కొద్ది అప్పులుపెట్టి కూర్చు న్నాడని వాపోయారు. ఎన్నికల సమయంలో డబుల్ బెడ్‌రూమ్‌ల విషయం గురించి చిలుకపలుకులు పలికినట్లు మాటలు మాత్రం కోటలు దాటాయని, కానీ చేతలు మాత్రం శూన్యం అన్నారు. కేసీఆర్ ప్రజ లకు కళ్లబొల్లి మాటలు చెప్పి ఇప్పుడు పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మొహం చాటేస్తు న్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ఎన్నికల ముందు అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, జాగ ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తానని 2018 ఎన్నికలలో హామీనిచ్చారన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 8 సంవత్సరాలు పూర్తయినప్పటికీ హామీలను గాలికి వదిలి ఇప్పుడేమో జాగ ఉన్నవారికి 3 లక్షలు ఇస్తామని కొత్త డ్రామా ఆడుతున్నారని ఎద్దేవచేశారు. అరకొరగా కట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పుడే శిథిలావస్థకు చేరినాయని, అర్హులందరికీ ఎందుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. పేదల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నేడు ఇదే పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించలేని చేతకాని దద్దమ్మ అని ఎద్దేవచేశారు. ఇంత వరకు సొంత జాగ ఉన్న ఏ ఒక్కరికి కూడా రూ.5 లక్షలు ఇప్పించలేని ఫేయిల్యూర్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఓటు అనే ఆయుధంతో గట్టిగా బుద్ధి చెప్పి పేద ప్రజల పక్షపాతి అయిన బీజేపీ పార్టీకి అధికారం కట్టబెడుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సొంతింటి కళ నెరవేరుస్తామని అన్నారు. సొంతజాగ ఉన్న పేదలకు 5 లక్షల రూపాయలు అందజేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం భైంసా మండల తహసీల్దార్ వచ్చి మీ సమస్యలన్నింటిని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీనివ్వడంతో ధర్నాను విరమింపచేశారు.

## మర్డర్ మిస్టరీని చేదించిన పోలీసులు

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని కమ్మర్‌గాంలో ఈనెల 6వ తేదీన అనుమానాస్పదంగా మృతిచెందిన మహిళ కేసు విషయంలో దర్యాప్తు జరిపిన పోలీసులు 9 మంది నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు కాగజ్‌నగర్‌రూరల్ సీఐ నాగరాజు తెలిపారు. దుర్గ దస్తూబాయి అనే మహిళను ఆస్తి కొరకు తన సొంత పెదనాన్న, అతని కొడుకు కలిసి లక్ష రూపాయల ఒప్పందం కుదుర్చుకుని సూపరి గ్యాంగ్‌తో హత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆత్మహత్యగా సృష్టించేందుకు హత్య చేసిన అనంతరం నోటిలో పురుగుల మందును పోశారని పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా గొంతునులిమి హత్యచేసినట్లు రిపోర్ట్ రావడంతో విచారణ నిర్వహించిన తాము మృతురాలి పెదనాన్న అతని కొడుకుతో పాటు ఏడురుగు సూపరి గ్యాంగ్‌ను కలిసి 9 మందిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్వార్టర్ల కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిడికె 11వ గని, ఓసిపి 1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, ఉన్న వారికి చేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కై ఆర్జీ 2 సిఇఆర్ క్లబ్‌లో మంగళవారం క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో 608 క్వార్టర్లకు గాను 155 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సెలింగ్‌కు 55 మంది ఉద్యోగులు హాజరయ్యారు. అందులో 47 మంది క్వార్టర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, టిబిజికెఎస్ జిఎం కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఇఇ సివిల్ ప్రతాప గిరి, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్, కెజివీల్స్ ట్రాక్టర్ పట్టుకున్న ఆర్డీఒ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని రంగరావుపేట శివారులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్, విట్టంపేట గ్రామ పరిధిలో బిటి రోడ్డుపై నడుపుతున్న కెజి వీల్స్ ట్రాక్టర్‌లను ఆర్డీఒ వినోద్‌కుమార్‌లను మంగళవారం పట్టుకుని ఆర్ఐ ఉమేష్‌కు అప్పగించారు. ఇసుక ట్రాక్టర్‌ను మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంకు తరలించారు. కెజివీల్స్ ట్రాక్టర్‌ను రోడ్డు పక్కన ఉంచి తాళంచెవిలు జరిగిందని ఆర్ఐ తెలిపారు. ఇదిలా ఉంటే...అల్లూరి సీతారామరాజు తండా గ్రామ శివారులో గల ఒర్రె నుండి ప్రతి రోజు అక్రమ ఇసుక దర్జాగా పలువురు నాయకులు విక్రయిస్తేనే ఇసుక అక్రమ రవాణా భయం లేకుండా యథేచ్ఛగా చేస్తున్నట్లు సమాచారం.



## నాయిబ్రహ్మణ సేవా సహకారం సంఘ అధ్యక్షుడిగా సత్యనారాయణ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి నాయిబ్రహ్మణ సేవా సంఘ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. కాగా సంఘ అధ్యక్షుడిగా చిట్యాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా సమ్మెట రాజేష్, కోశాధికారిగా శంకర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పగడాల శేఖర్, నడికంద దశానందం, మద్దూరి బాలగంగాధర్, రాచకొండ లక్ష్మణ్, కొల్లపు శ్రావన్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ముత్యంపేట బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాగా మొదటి బహుమతి రూ.1వెయ్యి మండలోజి పద్మకు, రెండవ బహుమతి గొడిసెల శ్వేతకి రూ.750, మూడవ బహుమతి శ్రీరాముల ద్వైతకు రూ.500లు నగదును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజగౌడ్, గాండ్ల శంకర్, మండలోజి విజయ్‌కుమార్, డా.శ్రీనివాస్, గొడిసెల నర్సయ్య, రాకేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్ష, సైన్స్ ఫెయిర్ గోడ పత్రిక ఆవిష్కరణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23న నిర్వహించనున్న సైన్స్ ఫెయిర్, ఎగ్జిబిషన్, ఎసిసి విద్యార్థుల టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన గోడపత్రికను స్థానిక ఆర్డీఒ వినోద్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. కళాశాల, పాఠశాలలోని విద్యార్థుల్లోని శాస్త్రీయ, సృజనాత్మక నైపుణ్యతలను వెలికి తీయుటకు దోహదపడే విధంగా సైన్స్ ఫెయిర్, ఎగ్జిబిషన్‌కు తలపెట్టినట్లు తెలిపారు. అలాగే మండలంలోని ఎస్‌సిసి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను ఈనెల 23న సోమవారం ఉదయం 9గం.లకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఇలాంటి శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, శాస్త్రీయ భావాలు పెంపొందించుటకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గంగాధర్, జగపతి, నర్సయ్య, ప్రతిభ, యూన్సీ, నవీన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటి సమావేశం

బెజ్జూర్, ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు జాడి దిగంబర్ ఆధ్వర్యంలో బూత్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో పోలింగ్ బూత్ కమిటీల జాబితాను పరిశీలించారు. గ్రామాల్లో బూత్ కమిటి సభ్యులు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు గురునాథం మురళీగౌడ్, బాలకృష్ణ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, దళిత మోర్చా మండల అధ్యక్షులు శంకరయ్య, నాయకులు తిరుపతి, రామయ్య, వసీఉల్లాఖాన్, శ్యాంసుందర్, బషీర్, సత్తయ్య, రైతు బాలయ్య పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణం లోని ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ శిబిరంలో 35 మందిని పరీక్షించగా అందులో 14 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఈ ఆపరేషన్ నిర్వ హిస్తామని నిర్వా హకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళ వారం కంటి పరీక్షలు నిర్వ హించడం జరు గుతుందని కంటి శుక్లాలు ఉన్న వారు, కంటిచూపు మందగించిన వారు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే దేశానికే ఆదర్శమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11,22 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసు ప్రసక్తే లేదన్నారు. అనంతరం 22వ వార్డు పరిధిలోని న్యూ రెడ్డి కాలనీలో 14 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం సిసిసి కార్నర్ వద్ద జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, కేడిక ప్రకాష్ రెడ్డి, బేర సత్యనారాయణ, మర్రి రాజమౌళి, అన్నపూర్ణ, నాయకులు అహ్మద్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మల్లెత్తుల రాజేంద్రపాణి, చెల్ల విక్రమ్, భీమయ్య, మేడం తిరుపతి, కమలాకర్ రావు, తిప్పని రామన్న, బాశం నగేష్, సమ్మయ్య, పెంచాల వేణు తదితరులు పాల్గొన్నారు.



## పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లి పుష్కర ఘాట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు దెబ్బటి రామన్న, పిఏసిఎస్ ఛైర్మన్ సందెల వెంకటేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలంలోని రేండ్లగూడ హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద కారు, బైక్ ఢీకొన్న సంఘటనలో గాయపడిన అల్లం మల్లయ్య కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని అదనపు ఎస్సై తానాజి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు అల్లం మల్లయ్య తన బైక్‌లో పెట్రోల్ కోసం బంక్‌కు వెళ్తుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేత

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



న్యూ తిమ్మాపూర్‌లో మంచినీటి కొరత సమస్య వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బోర్లు వేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానికులు మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, 10వ వార్డు కౌన్సిలర్ పనస రాజు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుగోస దీక్ష చేపట్టిన బీజేపీ జిల్లా అధ్యక్షులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలో ఊత్కూర్ చౌరస్తా వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ రావు రైతుగోస దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రఘునాథ రావు మాట్లాడుతూ దండేపల్లి మండలం గూడెంలో పలిగిన లిఫ్ట్ పైప్ లైన్‌ను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేసి, వెంటనే నీటిని విడుదల చేయాలని, కడెం కాలువ ద్వారా దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల్లోని చివరి ఆయకట్టు అయిన ముప్పై వేల ఎకరాల సాగు భూమికి నీటి అందించి రైతులను ఆదుకోవాలని, గూడెం ఎత్తిపోతల పథకం పదే పదే చెడిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఊత్కూర్ చౌరస్తా నుండి ఇరిగేషన్ కార్యాలయం వరకు వెళ్లి వినతతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జడ్పీ వైస్ చైర్మన్

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :



పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి గ్రామంలో కోనేరుయువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమానికి వైస్ జడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత శ్రీనివాస్, సంజీవ్, దేవాజి, నాయకులు సత్తన్న, బాబు, నిర్వాహకులు మోయిన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన క్యాలెండర్ల ఆవిష్కరణ

జైనూర్, ప్రభాతవార్త :



తెలంగాణ గిరిజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనక యాదవ్‌రావు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సంఘం సభ్యులతో కలిసి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం గిరిజనుల హక్కుల సాధనకు ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోట శ్రీనివాస్, ఈఓ శ్రీనివాస్, సార్మెడి జుగ్నాక దేవురావు, సర్పంచ్‌లు మడావి భీంరావు, మెస్రం పార్వతి లక్ష్మణ్, శ్యాంరావు, టీపీలు ఆత్మారాం, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ సెమిస్టర్ పరీక్ష వాయిదా

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 18వ తేదీ బుధవారం జరగాల్సిన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షను కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి పి.మల్లారెడ్డి, అదనపు నియంత్రణ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపినట్లు రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యం.ఎ జాకీర్ ఉస్మాని మంగళవారం తెలిపారు. తిరిగి ఈ వాయిదా పడ్డ పరీక్షను ఫిబ్రవరి 8వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, మిగితా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని వారు పేర్కొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వవిప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



కంటి వెలుగు పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. కంటి పరీక్షల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ నుండి నియోజకవర్గంలో కంటి పరీక్షలు ప్రారంభం కానున్నట్లు బాల్క సుమన్ తెలిపారు. దృష్టి లోపాలను నివారించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం కోసం చెన్నూర్ నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో నిర్వహించే 11 పరీక్షా శిబిరాల వివరాలను వెల్లడించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ తోడ్పడాలి

జన్నారం, ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ తోడ్పడాలని లయన్స్ క్లబ్ ఈ వేస్ట్ ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేస్ట్ ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్‌గా లయన్స్ క్లబ్ గవర్నర్ రిక్కల నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల బాబు తన వద్ద నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను శ్రీకాంత్ రెడ్డికి అందజేసి పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, అలాగే ఎవరి వద్దనైనా నిరుప యోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ తదితర వస్తువులను పర్యావరణ పరిరక్షణలో మీవంతు బాధ్యతగా తనకు అందజేయవచ్చని ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల బాబు, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## మండల సభలో సభ్యుల డిమాండ్

నడిగూడెం, జనవరి 17 ప్రభాతవార్త

గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున విద్యుత్‌శాఖ అధికారులు తీగలను పైకి బిగించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు, మంగళవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు, వట్టికూటి చంద్రయ్య, దేవబత్తిని వెంకటనర్స య్య, యాతాకుల వీరస్వామి మాట్లాడుతూ విద్యుత్ తీగలు పలు చోట్ల కిందకు వేలాడుతున్నందున జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వలా ్లపురంలో ఇళ్ల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో జనం ఆందోళన చెందుతున్నందున వాటిని అక్కడి నుండి మార్చాలని సర్పంచ్ చంద్రయ్య కోరారు. చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో ఏఈ సైదా హామీ ఇచ్చారు. అదే విధంగా మిషన్ భగీరథకు సంబంధించి నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని పలుచోట్ల ట్యాంకులు నిరుపయోగంగా ఉంటున్నాయని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ అధికారులు ఎక్కడ నీరు సరఫరా కావడం లేదో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



సమన్వయంతో పనిచేసి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలన్నారు. ఏదో ఒక కారణం చూపుతూ నీటి సరఫరా నిలిపివేయడంతో ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమ విజయవంతానికి ప్రజాప్రతిధులంతా సహకరించాలన్నారు. పల్లె దవాఖానాలు అందుబాటులోకి వచ్చినందున వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వేసవి సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఎంపిటిసిలు పల్లా నర్సిరెడ్డి, గుండు శ్రీనివాస్, గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, గోలి సునీత, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, అట్టూరి నాగేందర్‌రెడ్డి, నాగేశ ్వరరావు, బెల్లంకొండ హనుమయ్య, మంచికంటి వెంకటరెడ్డి, ఎంపీవో లింగారెడ్డి, ఏవో రాజగోపాల్‌రావు, ఏఈలు ఇర్ఫాన్, రంగారావు, సత్యనారాయణ, పశు వైద్యాధికారి అఖిల తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఎంపికైన సూర్యాపేటకు చెందిన శ్రావణి

**మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దీవెనలు తీసుకున్న శ్రావణి**

సూర్యాపేట, జనవరి 17, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రానికి చెందిన డి. శ్రీనివాస్, యువజన దంపతుల కుమార్తె శ్రావణి అండర్ 15 బీసీసీఐ హైదరాబాద్ క్రికెట్ జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసింది. శ్రావణి మున్ముందు జాతీయ జట్టులో ఆడాలని దీవించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ జాతీయ మహిళా జట్టులో రాణించడమే తన ద్యేయమని, నేను పుట్టిన గడ్డ సూర్యాపేట పేరును ప్రపంచ స్థాయిలో వినిపించేందుకు జాతీయ జట్టుకు ఎంపికై రాణిస్తానని, తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, నా గురువులకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపింది.



# అనుమానాస్పద స్థితిలో మైనర్ బాలిక మృతి

## అంగడిపేటలోని ఓ బట్టల షాపులో ఘటన -ముగ్గురు వ్యక్తులు ఆత్యాచారానికి పాల్పడినట్లు బంధువులు ఆరోపణలు..



పెద్దఅడిశర్లపల్లి,జనవరి17,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై అంగడిపేట ఎక్స్-రోడ్డులోని ఓ బట్టల షాపులో మంగళవారం నాడు మైనర్ బాలిక 15సం, అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండలంలో చో టు చేసుకుంది,తెలిసిన వివరాలు ప్రకారం నల్లగొండ జిల్లా గు ర్రంపోడు మండలం మైలాపురం గ్రామాన్నికి చెందిన మైనర్ బాలిక హైదరాబాద్‌లో 10వ తరగతి చదువుకుంటుంది.పెద్దఅడిశర్లపల్లి మండలంలోని వడ్డెరిగూడెంలోని అమ్మమ్మ ఇంటికి సంక్రాంతి పండుగకు వచ్చింది,తిరిగి మంగళవారం నాడు పోయే క్రమంలో ఆదే గ్రామాన్నికి చెందిన శివ,నరేష్,లు కారుతో అంగడిపేటకు వెళ్లుతుండగా బాలిక బంధువులు అంగడిపేట వరకు మా అమ్మాయిని తీసుకపోమని కారులో ఎక్కించిన్నారు.ఇదే సమయాన్ని అదునుగా చేసుకొని శివ ,నరేష్ ,మ రియు దిలీప్ అనే ముగ్గురు కలిసి బాలికకు మాయమాటలు చెప్పి అంగడిపేటలోని శివ,నరేష్ లకు సంబందించిన రౌడీ భాయ్స్ అనే బట్టల షాపులకు తీసుకపోయి ఆత్యాచారాన్నికి పాలొ ్పడినట్లు బాలిక బంధువుల ఆరోపిస్తున్నారు.గుడిపల్లి పోలీసులకు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి నుండి సమాచారం రావడంతో వెంటనే పోలీసులు బాలిక మృత దేహాన్ని పరిశీలించారు,బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నయోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ వీరబాబు తెలిపారు.




# క్రీడల ద్వారానే మానసిక ఉల్లాసం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ముఖి గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో మూడు రోజులపాటు డిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సుమారు 8 జట్లు ఈ



టోర్నమెంట్‌ల పాల్గొనగా ఫైనల్‌లు సాయి అండ్ ఫ్రెండ్స్, శ్రీశైలం క్రికెట్ టీం మధ్య ఫైనల్ పోటీలు జరగగా సాయి అండ్ ఫ్రెండ్స్ టీం గెలుపొందింది. మొదటి బహుమతి షీల్డ్‌తోపాటు రూ.21వేల నగదు, షీల్డ్, రూ.15వేలు నగదు గెలుపొందగా క్రీడాకారులకు బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువకులు తరచుగా క్రీడా పోటీల్లో పాల్గొనడంతో శారీరక దృఢత్వం, స్నేహ భావాలు పెరుగుతాయని తెలిపారు. మొబైల్‌లకు ఎక్కువగా బానిసలై పోతున్నారని వీటిని వీడి ప్రతి ఒక్కరు ఆటలాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్, ఎంపీటీసీ చిల్లర జంగయ్యయాదవ్, ఉపసర్పంచ్ దుర్గం మాధురి మచిందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గం, శ్రీశైలం వార్డు మెంబర్లు కర్రోల ఇందిరా, బాల మల్లేష్, దాసర్ల కొడయ్య, గుండాల రాజారాం, కో ఆప్షన్ నూకల అశోక్, దేవేందర్ మహిపాల్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నమోని కుమార్‌యాదవ్, నాయకులు దుర్గం జంగయ్య, దాసర్ల జంగయ్య, పొట్టోళ్ల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర ప్రధాన మార్గాలను పరిశీలించిన మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట



జిల్లాలోని దురాజ్పల్లి పెద్దగట్టు జాతరకు సంబంధించి ప్రధాన రహదారులు వాహనాల మళ్లింపు విషయమై సూర్యాపేట,చివ్వెంల,మోతే మార్గాలను మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు జాతీయ రహదారిపై వాహనాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం హైదారాబాద్ నుండి కోదాడ, విజయవాడ వైపు వెళ్లే వాహనాలను తాత్కాలికంగా మళ్లించడానికి మార్గాలను పరిశీలించారు. పెద్దగట్టు జాతర పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణ చేయడం కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మళ్లింపు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ మంత్రికి వివరంచారు. దీనిలో భాగంగా సూర్యాపేటరూరల్ రాయినిగూడెం వద్ద, ఖమ్మం హైవే, మోతే రాఘపురం స్టేజి నుండి నావారం మీదుగా చివ్వెంల జాతీయ రహదారి గుంజలూరు స్టేజి వరకు, చివ్వెంల ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ మార్గాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట ఇన్చార్జి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్,డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి,డిఎస్పి నాగభూషణం,సూర్యాపేట రూరల్ సిఐ సోమనారాయణసింగ్,ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ విష్ణు, సాయిరామ్,సిబ్బంది పాల్గొన్నారు.